# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 29 మార్చి 2025

DIGITAL EDITION


# తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మంచిదే..

ప్రజా గొంతుక డెస్క్ కోనోకార్పస్ చెట్ల నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారుపవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మానవాళికి ముప్పు తెచ్చే కోనోకార్పస్ చెట్ల పెంపకం నిషేధం అవసరమని చెప్పారు. చాలాకాలం ప్రయత్నం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్టుకు సంబంధించి ముప్పును గమనించి అసెంబ్లీ హాల్లో చర్చించడం అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు.తెలంగాణ స్పీకర్ వెంటనే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లను త్వరితగతిన నిర్మూలించే విధంగా చర్యలకు ఆదేశించడం అభినందనీయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసన వ్యవస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ వ్యవస్థకు ఈ మొక్కలు అనుగుణంగా లేనందున, స్వదేశీ చెట్లకు బదులుగా వీటిని నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పవన్ కల్యాణ్ తెలిపారు.



# కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్

ప్రజా గొంతుక డెస్క్ సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్రలు పన్నారంటూ ఏపీ మాజీ సీఎం జగన్ ట్వీట్ చేశారు.చంద్రబాబు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ, కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని వైసీపీని గెలిపించుకున్న ప్రతి ఒక్కరిని ధన్యవాదాలు తెలిపారు.జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకున్నారు అని జగన్ అన్నారు.క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో–ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్ అంటూ ఎక్స్ వేదికగా వెల్లడించారు.



# భావప్రకటనా స్వేచ్ఛ హక్కుని గౌరవించాలి

ప్రజా గొంతుక డెస్క్ కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్ మరియు భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు.



# అప్పుల లెక్కలు.. అన్నీ తప్పులు..



ప్రజా గొంతుక డెస్క్ శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు విలేకరుల సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించిన లెక్కల ప్రకారం తెలంగాణ అప్పులు రూ. 4.42 లక్షల కోట్లు మాత్రమేననీ, కానీ సీఎం రేవంత్ రెడ్డి తాము తమ పాలనలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికైనా నిజం చెప్పాలని, తప్పును ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని హితవు పలికారు.కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్న ప్రచారంలో వాస్తవం లేదని ఇరిగేషన్ మంత్రి స్వయంగా మండలిలో ఒప్పుకున్నారని బీఆర్ఎస్ తెలిపింది. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ వైఫల్యం కాదా అని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎల్లప్పుడూ ఎత్తి చూపుతామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ రజతోత్సవ సభను మహాకుంభమేళ తరహాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# మయన్మార్ లో భారీ భూకంపం:

ప్రజా గొంతుక డెస్క్ మయన్మార్ 7.2 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కూడా ప్రకంపనలు వచ్చాయి. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు.మోదీ ట్వీట్ చేస్తూ, “మయన్మార్, థాయిలాండ్‌లో భూకంపం వచ్చిన పరిస్థితిపై నాకు ఆందోళనగా ఉంది. అందరూ సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. భారత్ అన్ని విధాలా సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో మా అధికారులు సిద్ధంగా ఉండాలని కోరాను.” అని అన్నారు. “మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండమని ఎంఈఏని కూడా అడిగాను” అని ఆయన తెలిపారు.



# నెలలు గడుస్తున్నా రాని పరీక్ష ఫలితాలు.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 28  కొండమల్లేపల్లి



ఆలస్యమవుతున్న వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ రకాల ఉద్యోగాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షా ఫలితాలు ఒక్కో రకం ఉద్యోగానికి నలభై వేలకు పైగా పరీక్ష రాసిన అభ్యర్థులుఫలితాల కోసం లక్షకు పైగా అభ్యర్థుల ఎదురుచూపులుముందు నిర్వహించిన ఫలితాలు ఇవ్వకుండా మేలో మరికొన్ని ఉద్యోగాల రిక్రూట్మెంట్ ఉంటుంది అంటూ అసెంబ్లీలో ఆరోగ్య శాఖామంత్రి అనడంతో గందరగోళంలో పరీక్ష రాసిన అభ్యర్థులువైద్య ఆరోగ్య శాఖలోని వివిధ రకాల ఉద్యోగాలకు–ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్,నర్సింగ్ ఆఫీసర్ మరియు ఎఎన్ఎం ఉద్యోగాలకు సంబంధించి ఎం.హెచ్.ఎస్.ఆర్.బి బోర్డు ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ లో పరీక్షలు నిర్వహించినప్పటికీ ఫలితాలు ఇప్పటివరకు విడుదల చేయలేదునామ మాత్రంగా ల్యాబ్ టెక్నీషియన్ ఫలితాలను మాత్రం విడుదల చేసి ఊరుకున్నారు....ఫలితాలు ఇవ్వకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ,వారి సహనాన్ని పరీక్షిస్తున్నారంటూ పరీక్ష రాసిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....ఎం.హెచ్.ఎస్.ఆర్.బి కు ఫోన్ చేస్తే చేసిన ప్రతీసారీ వారం,పది రోజులంటున్నారని,అంతేకాక ప్రభుత్వం నుండి అప్రూవల్ రాలేదని,అందుకే ఆలస్యమవుతుందని,అప్రూవల్ వస్తేనే ఫలితాలు విడుదల చేయడం జరుగుతుందని,చెప్పారని అభ్యర్థులు తెలియజేస్తున్నారు.

# విద్యతోనే భవిష్యత్తుకు బంగారుబాట.

మాజీ సర్పంచ్ సిలువేరి లక్ష్మయ్య. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చి 28:




మెదక్ జిల్లా.శివంపేట మండలం,ఉసిరికపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విధ్యార్థులకు మాజీ సర్పంచ్ సిలువేరి లక్ష్మయ్య తన మనమరాలు శ్రీవల్లి పుట్టినరోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు విధ్యతోనే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చని, విద్యార్థులు శ్రద్ధాసక్తులతో విద్యనభ్యసించి మంచి ఉన్నతస్థానంలో నిలిచి తల్లితండ్రుల పేరు చదువుకున్న పాఠశాల పేరు పుట్టిన ఊరుపేరు నిలబెట్టాలన్నారు. గతంలో తను సర్పంచ్ గా పనిచేసిన కాలంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాల అదనపు గది నిర్మాణం కోసం కృషి చేశానని, అంగన్వాడీ భవనం నిర్మించానని తెలిపారు.భవిష్యత్తులో కుడా స్థానిక ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి గోపాల్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ మర్రి నరేందర్ రెడ్డి , బిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పల జనార్ధన్ రెడ్డి , విద్యాకమిటి చైర్మన్ కుందేనపల్లి కృష్ణ , మాజీ వార్డు సభ్యులు గుర్రం సురేందర్ రెడ్డి , గుండు వేణు కుమార్ , నాయకులు గార్లపల్లి దర్మేందర్ రెడ్డి ,నిరుడి కృష్ణ ,కోట కృష్ణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయిలత మేడం ,పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# .జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయండి.

కరపత్రాలను విడుదల చేసిన బిఎస్పీ నాయకులు,  గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలనువిజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరంఆయనమాట్లాడుతూ..దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని.. విద్య ద్వారానే కుల నిర్మూలన జరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడిఉపాధ్యాయురాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలే చెందుతుందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అలాంటి త్యాగమూర్తులనుస్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11వ తేదీన వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలన్నారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశివర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు,అలంపూర్ అసెంబ్లీ కోశాధికారి రాజా రత్నం, రాఘవేందర్,గౌతమ్, బాలు,తిమోతీ లు ఇతరులు పాల్గొన్నారు.

# టీ యు సి ఐ ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

వైరా ఏరియా కమిటీ కార్యదర్శి యలదండి బాబు పిలుపు..... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఏప్రిల్ 13వ తేదీన వైరాలో కామిశెట్టి కల్యాణ మండపం (ఆడెపు రామారావు నగర్)లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని వైరాలో కొత్త బస్టాండ్ లో భవన కార్మికులతో గ్రూప్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ వైరా ఏరియా కమిటీ కార్యదర్శి యలదండి బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన 400 కార్మిక ప్రతినిధులు జిల్లాలో ఏడు ఏరియా కమిటీలు ఒక సింగరేణి బొగ్గుబావి నుండి మహాసభలకు హాజరవుతున్నారని ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తున్నామని అనంతరం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల ప్రారంభో ఉపన్యాసం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం చేస్తారని ప్రధాన వక్తలుగా టిఐసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ రావు కె శ్రీనివాస్ జిల్లా నాయకులు ఎస్ కె లాల్ మియా ఏ శరత్ పి రామదాసు సి వై పుల్లయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఇట్లు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ఎందుకు ఇంత కక్ష.

–రైతులతో కలిసి,బైక్ పై వెళ్ళి,ఎండిన పంట పొలాలను పరిశీలించిన జిల్లా బాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక):



కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే గద్వాల నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నాయని,రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, బాసు హనుమంతు నాయుడుఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గద్వాలమండలం కొత్తపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను బైక్ పై వెళ్ళి,పార్టీ నాయకులు,రైతులతో కలిసి,పరిశీలించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడుతో రైతులు తమ బాధను చెప్పుకొచ్చారు. వరి పొలానికి అప్పు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టామని,నీళ్ళు లేక పంట మొత్తం ఎండిపోయిందని బోరున విలపించారు.పంటలు ఎండిపోవడంతో తమకుటుంబంలు అప్పుల్లో కురుకుపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో సాగునీటి కాలువలు జలాలతో కళకళలాడాయని,నేడు అవే కాలువలునీళు లేకవెలవెలబోతున్నయని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాలువలు ఎడారిగా మారాయని, నీరు లేకనే నియోజకవర్గంలో పొలాలు ఎండిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని,పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు పంటలు ఎండిపోయిన సందర్భాలు లేవని అన్నారు. ప్రభుత్వానికి పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారానీళు అందించలేకపోతుందని మండిపడ్డారు. వెంటనే జిల్లా కలెక్టర్ యస్.ఈస్పందించి,కాలువలకునీరు వచ్చే విధంగా కృషిచేసి,మిగతా పంటను కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోనేష్,డి.శేఖర్ నాయుడు,వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ రాములు,తిరుమలేష్,జి. వెంకటేశ్వర్రెడ్డి,మునిమౌర్య,చిన్న,టి.వెంకటేశ్వర్రెడ్డి,వెంకటేష్,నరసింహులు,కె. ఈశ్వరన్న,బెల్లం రమణ,ఆంజనేయులు,అనిల్, హనుమన్న,మహిళా రైతులు,చేన్నమ్మ, రాములమ్మ,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి.

కళ్యాణ లక్ష్మి,/ షాదీమూరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం అన్ని మండల %డ% గద్వాల టౌన్ సంబంధించిన కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.గద్వాల నియోజకవర్గం అన్ని మండలం పరిధిలోని వివిధ గ్రామంలోని, %డ% టౌన్ సంబంధించిన 40 మందికి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి / షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగినది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... అందరికీ ఉగాది %డ% రంజాన్ పండుగ శుభాకాంక్షలుకళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి గద్వాల అభివృద్ధి సాధ్యం కావడం జరిగింది. ఇదేవిధంగా అభివృద్ధి కొనసాగాలనిగద్వాల )నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు. అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికివినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థులు.

మునుగోడు  సన్ షైన్ స్కూల్



విద్యార్థి దాచేపల్లి వెంకట సాయి తైక్వాండు పోటీల్లో రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. చండూరు మున్సిపాలిటీ ఒకటవ, వార్డు మాజీ కౌన్సిలర్ ,సన్ షైన్ స్కూల్ అధినేత కోడి వెంకన్న అభినందించారు. ఆత్మరక్షణకు త్రైక్వాండో ఎంతగానో ఉపయోగ పడుతుందని కోడి వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుష్మ, కరస్పాండెంట్ బర్గల రవికాంత్, ఎస్.కె లతీఫ్ పాషా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# .వివాహ వార్షికోత్సవ వేడుకలు.

– రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి మనసాని నాగరాజు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని నేడు 40వ వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఆర్యవైశ్య సంఘం మల్దకల్ వ్యవస్థాపకులు మనుసాని నాగరాజు దంపతులకు హార్దిక శుభాకాంక్షలు.శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని, ఇటువంటి వివాహ వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ... బంధువులు మిత్రులు మల్దకల్ మండల కేంద్ర ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరగంటి రమేష్ గుప్త జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 28:




మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో పీఎంజి యువసేన సభ్యుడు వరగంటి రమేష్ సెట్ గుప్తా జన్మదిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానం చేసిన ఆపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.మరియు తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ శాఖ ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య.ఈ కార్యక్రమంలో పిలుట్ల నరసింహారెడ్డి గోమారం ప్రణీత్ రెడ్డి,శివంపేట్ తాజా మాజీ వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, కొవ్వూరి వెంకటేష్,వంజరి కొండల్,ముయ్యడి సింహం, పెద్ద ఎత్తున పీఎంజి యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర ఎన్జీవోస్ కాలనీ తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ గడ్డం భద్రయ్య మాధవి రాణి మనవడు గడ్డం భద్రయ్య చిన్న కుమారుడు నవీన్ అనూష కుమారుడు హితేష్ 11వ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు హితేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభ ఆశీస్సులతో పెదనాన్న పెద్దమ్మ గడ్డం అరవింద్ జ్యోతి అక్క తమ్ముడు జస్విక సాహిల్ తాతయ్య అమ్మమ్మ కిలారు మురళీకృష్ణ జ్యోతి సాగర్ లిఖిత మరియు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్య మాధవి రాణి మరియు నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీసు ముందు నిరసన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు రెండు గంటల పాటు నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే100 రోజులలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కొన్ని పథకాలు రైతు రుణమాఫీ రైతు భరోసా కొద్దిమంది రైతులకే ఇచ్చారని ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సాధ్యం కానీ వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయాలంటే మా వద్ద డబ్బులు లేవని ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని ఇది రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానం కాదని ఆరుగారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం ఆరు గ్యారెంటీల సంబంధించిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వర్ కి లబ్ధిదారులతో కలిసి అందజేశారు.ఈ నిరసన దీక్షలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాస్ తెల్లాకుల శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్ బోనకల్ మండల మహిళా సంఘం సభ్యురాలు తెల్లాకుల రజిని సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు బోనకల్ పార్టీ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం గద్దె రామారావు చెన్నా లక్ష్మాద్రి ఎస్కే సిలార్ రావినూతల శాఖ సభ్యులు జోనే బోయిన గురవయ్య రామాపురం సీనియర్ నాయకులు కొండ నాగేశ్వరరావు రాయన్నపేట నాయకులు వీరంకి ధనమూర్తి ముష్టికుంట శాఖా సభ్యులు కొమ్మినేని పురుషోత్తం ఏసుపొగు బాబు, బంక శ్రీను లబ్ధిదారులు పాల్గొన్నారు.






# .అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు రెండు చోట్ల హల్చల్.

మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో పెట్రోల్ బంకులో, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో పెట్రోల్ బంక్ లో దొంగతనం అనంతరం...అయిజ పట్టణంలో పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న ఎచ్ పి పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సిబ్బందిని కత్తులతో బెదిరించి లక్ష రూపాయలు నగదును సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ ను ఎత్తుకెళ్లారని యజమాని బుగ్గారెడ్డి వాపోయారు..రెండు గంటల వ్యవధిలో రెండు చోట్ల దొంగతనాలు..కేసు నమోదు చేసుకునిముమ్మర గాలింపులు చేపట్టిన పోలీసులు.



# జూన్ 2 లోగా ఉద్యమకారులను గుర్తించకుంటే మరో పోరాటం

సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ మార్చి 28 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను జూన్ రెండులోగా గుర్తించకుంటే తిరుగుబాటు తప్పదని మరో పోరాటం చేయడానికి టీ యు.జేఏసీ సిద్ధంగా ఉందని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన గురువారం టి యు జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా ఉద్యమకారులను కూడా గుర్తించి ఆదుకోవాలని ఉద్యమకారులు లేనిదే త్యాగాలు లేనిదే బలిదానాలు లేనిదే రాష్ట్రం రాలేదని గుర్తించుకోవాలన్నారు ఏప్రిల్ 20.21 తేదీలలో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద టీయూజేఏసీ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన ఉద్యమకారులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య గంగదారి సత్తయ్య మంటి లింగయ్య గంధ మల్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు

# ఆస్తి పన్ను 2023-24 వరకు ఉన్న బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: మార్చి:28



ఆస్తి పన్ను 2023-24 వరకు ఉన్న బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ,ఇంకా మూడురోజులు మాత్రమేహాలియా మున్సిపాలిటీ గృహ యజమానులుహాలియా, 25 మార్చి 2025: తెలంగాణ ప్రభుత్వం జి వో ఆర్ టి.నంబర్154, తేదీ 25.03.2025 ద్వారా ఒకేసారి సెటిల్‌మెంట్ (వన్ టైమ్ సెటిల్మెంట్) పథకాన్ని హాలియా మున్సిపాలిటీ సహా అన్ని పట్టణ స్థానిక సంస్థలకు (యు ఎల్ బి ఎస్) విస్తరించింది.ఈ పథకం కింద 2023-24 వరకు ప్రధాన బకాయిలను మరియు 10% వడ్డీ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తే, 90% వడ్డీ రాయితీ లభించనుంది. ఈ అవకాశాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు ఉపయోగించుకోవచ్చు.ఇప్పటికే మొత్తం పన్ను మరియు వడ్డీ చెల్లించిన వారికి చెల్లించిన 90% వడ్డీ లేదా పెనాల్టీ వచ్చే సంవత్సరంలో యాడ్ అవుతుంది.కావున ఇట్టి అవకాశాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

# బనిగండ్లపాడు లూర్దుగిరి కొండ పై భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఎర్రుపాలెం మండలం బనిగళ్ళ పాడు గ్రామంలో లూర్థుగిరి కొండపై క్రైస్తవులకు ఎంతో ముఖ్యమైన( పవిత్ర శు క్రవారం ) తపస్కాలాన్ని పురస్కరించుకొని ఎర్రుపాలెం మండలం బనగండ్లపాడు లూర్తుగిరి కొండపై ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ తండ్రి ఆధ్వర్యంలో ఉపవాస ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల వివిధ గ్రామాలకు చెందిన ఆర్ సి ఎం సంఘస్తులు ( ప్రభు మాల) దీక్ష పరులు మరియా దళ సభ్యురాళ్లు మరియు వివిధ గ్రామాలకు చెందిన సంఘ పెద్దలు సంఘస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈకార్యక్రమం లో ఖమ్మం బిషప్ తండ్రి సగిలి ప్రకాష్ బనగిండ్లపాడు విచారణ గురువులు కొప్పుల శవిరి మరియు అయ్యవారి గూడెం విచారణ గురువులు ఫాదర్ వట్టి ఏసు ఎర్రుపాలెం విచారణ గురువులు నారపోగు ఏసు తదితరులు పాల్గొన్నారు.

# సంతాయిపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్శిలించిన. జిల్లా కలెక్టర్

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్..



ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలోని శ్రీ భీమేశ్వరాలయం సమీపంలోని చెక్ డ్యాం లోని పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. గ్రామంలో 240 హౌస్ హెూల్డ్స్ కి గాను 316 జాబ్ కార్డ్స్ ఉన్నాయనీ, 280 యాక్టివ్ కూలీలు పనులకు హాజరవుతున్నారని తెలిపారు. దాదాపు ఒక వారం నుండి చేపడుతున్న పూడికతీత పనుల్లో కూలీలకు కూలీ చెల్లించడం లేదని, పోస్టాఫీస్ ద్వారా చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని కూలీలు కలెక్టర్ కు వివరించారు. పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా కూలీ చెల్లించే విధంగా ఏర్పాట్ చేయాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారికి సూచించారు. అనంతరం శ్రీ భీమేశ్వరాలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దేవాలయం పురాతన కాలం నాటిదని, పర్యాటకంగా అభివృద్ధి పరచాలని పూజారులు, గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. రోడ్డు సౌకర్యం, నీరు, టాయ్ లెట్స్ ఏర్పాటుచేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని నర్సరీ ను పరిశీలించి, ఇంటింటికీ పంపిణీ చేసే విధంగా పండ్లు, పూల మొక్కలను పెంచాలని తెలిపారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలో కలెక్టర్ మొక్కలకు నీరు పోశారు. ప్రతీ రోజు మొక్కలకు నీరు పోయాలని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గ్రామస్తులు ప్రమీల ఇంటికి భూమి పూజ చేసి, నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఆ తరువాత బ్రహ్మాజీవాడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలకు వాటరింగ్ నిర్వహించారు. ఏవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించాలని, గాప్ లలో కొత్త మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఇన్చార్జి తహసీల్దార్ రేఖ, ఎంపీడీఓ సాజిద్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, ఇతర మండల అధికారులు, పాల్గొన్నారు.

# 6 అంతస్తుల భవనం కూలిన విషయం తెలిసిందే.

నిన్న అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని భద్రాచలం విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు రాత్రి 9:30 నిమిషాలకు సంఘటనా స్థలాన్ని సందర్శించినారు.. ప్రజా గొంతుక ప్రతినిధి,నక్కల శ్రీనివాసరావు.



మృత్యువాత పడిన కామేష్, ఉపేంద్రల కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ యజమాని చేసిన తప్పిదం వల్లే భవనం కూలిపోయిందని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్లాను. తప్పకుండా నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని, వారి పిల్లల చదువులకు ఆటంకం లేకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన...

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విజయలక్ష్మి 15,000/-, శేఖర్ 19500/- నందిని 12,000/- నాగేష్ బాబు 60000/- అనిత 21000/- మొత్తం 1,27,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేశారు.అనంతరం సరితమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్, రైతు భరోసా, రైతు బీమా పథకాలతో బాధిత కుటుంబ సభ్యులకుఅండగాఉంటుందన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పులిపాటి వెంకటేష్,టిఎన్ఆర్ జగదీష్, పటేల్ శ్రీనివాసులు,పెద్దొడ్డి రామకృష్ణ, దడవాయి నర్సింహులు, పాల్వాయి అయ్యప్ప, జమ్మిచేడు రాము,ఎల్కూర్ నర్సింహులు, గుర్రంగడ్డకుర్మన్న,ఈశ్వర్,డి.ఆర్.ముని,రవి లు తదితరులు ఉన్నారు.

# తాటికుంట గ్రామంలో ప్రతిభకనబరిచిన ఆణిముత్యాలు.

ఒకే కుటుంబంలో ఇద్దరు ఉద్యోగాలు సంపాదించారు.ఇండియన్ ఆర్మీ సోల్జర్ ఉద్యోగాలు,
గద్వాల్ జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ దుబ్బోని బాయి బుడ్డన్న కుమారుడు డిబి సందీప్ కుమార్ బోయ దుబ్బోని బాయి ఆంజనేయులు కుమారుడు డిబి కుమార్ నాయుడుఇద్దరు కూడా ఇండియన్ ఆర్మీ సోల్జర్ గా ఎంపిక తండ్రి వ్యవసాయదారులైనప్పటికీ దేశ సేవకు మించిన సేవ లేదన్న సంకల్పంతో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కష్టపడి చదవమని ప్రోత్సహిస్తూ చెప్పిన వీరి అన్నగారైన దుబ్బోని బాయి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు . వీరి స్ఫూర్తితో వీరీ ప్రేరణతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దేశసేవ చేయాలన్న సంకల్పంతో కృషి పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల దేశ సేవ చేసే భాగ్యం కలిగినందుకు మా అన్న, మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందిఅని. భవిష్యత్తులో కూడా వీరి ప్రేరణతో విధి నిర్వహణలో కూడా బాధ్యత యుక్తముగా పనిచేస్తామని. ఉద్యోగాలకు ఎంపికైనందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ పెద్దలు అన్నగారు డిబి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ అభినందనలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది.

# పది పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్ మిగిలిన రెండు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగించాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



వంగూరు, చారకొండ మండలాల్లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తనిఖీ చేశారు.పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, నేడు జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షను కూడా జిల్లాలో ప్రశాంతంగా వహించడం జరిగిందని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్ష కేంద్రాలలో 10,584 మంది విద్యార్థులకు గాను 10,556 మంది విద్యార్థులు హాజరయ్యారు. 28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.ఉదయం 8 గంటలకు చారకొండ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులతో నేటి పరీక్షల నిర్వహణపై సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.చీఫ్ సూపరింటెండెంట్లు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల్లోని రూములను సందర్శించి సిబ్బందికి రోజువారి సూచనలు అందించాలని సూచించారు.పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లను అనుమతించారాదని ఆయన స్పష్టం చేశారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, జిల్లాలో మిగిలిన రెండు పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం చారకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఆయా మండలాల మండల విద్యాధికారులు ఉన్నారు.

# భద్రాచల ఆలయ అభివృద్ధికి భారీ నిధులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు విడుదల ప్రభుత్వం ఉత్తర్వులు

తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక అభివృద్ధి నిధి కింద భూసేకరణ పరిహారం, పునరావాస కాలనీల అభివృద్ధి ఇతర అనుబంధ పనుల కోసం రూ. 34,45.87,000 లక్షలు (రూ. 34 కోట్ల 45 లక్షల 87 వేల రూపాయలు) మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 93ను విడుదల చేసింది.ఈ మేరకు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జారీ చేసిన జీవో ఆర్టీ నెంబర్ 246 (తేది: 30.08.2024)లో భద్రాచలం ఆలయ అభివృద్ధికి మొత్తం రూ. 6020.00 లక్షలు మంజూరు చేయగా, తాజాగా మొదటి విడతగా ఈ నిధులను విడుదల చేశారు.రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ చేసిన అభ్యర్థన మేరకు,భూమి కోల్పోయిన వారికి పరిహారం చెల్లించడం, పర్యాటక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల కోసం ఈ నిధులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు విడుదల చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఈ పరిహారం చెల్లింపులు జరుగుతాయి.ఈ నిధులు "ప్రత్యేక అభివృద్ధి నిధి - సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు" పథకం కింద కేటాయించబడ్డాయి.ముఖ్యమంత్రిని కలిసిన ఇట్టి కార్యక్రమములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో గృహ నిర్మాణ శాఖ,రెవెన్యూ శాఖ సమాచార %ఌ% ప్రజా సంబంధాల శాఖ మంత్రి.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు,తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు,కోరం కనకయ్య జారే ఆదినారాయణ.ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.భద్రాచలం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిధుల విడుదల భద్రాచలం దేవస్థానం పరిసరాల అభివృద్ధికి, భూమి కోల్పోయిన వారి కి న్యాయమైన పరిహారం అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగం ఆవిష్కరణ

– పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ స్వామి
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్





మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనికి చెందిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాంగాలను పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు "శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి" గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు విద్యాశంకర భారతీ స్వామి మాట్లాడుతూ.... పంచాంగాలు భారతీయ శాస్త్రీయ పరిజ్ఞానానికి, సనాతన ధర్మ మార్గానికి ప్రతీకలని అన్నారు. విశ్వావసు నామ సంవత్సరం లో రాష్ట్రంలో ప్రజలు నిర్భయంగా జీవనం గడపాలని, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ....తమ సంఘం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు "శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారి జన్మదినం సందర్భంగా స్వామి వారికి చిత్రపటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గడ్డం రాంబాబు, నిట్టల సుబ్రహ్మణ్య స్వామి, రామడుగు రామకృష్ణ శాస్త్రి, శివ భాస్కర్, నాగమోహన్, అచ్యుతుని రాజీ ఫణీంద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, సుబ్బలక్ష్మి, చంద్రశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



సూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ కళావతి నగర్ న్యూ షాపూర్ నగర్ బస్తీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్లో నెలకొన్న సమస్యలపై ఈనెల 7 నుండి 20 వరకు సర్వే నిర్వహించారు. సర్వేలో ప్రధానంగా సూరారం డివిజన్లో షాపూర్ నగర్ న్యూ షాపూర్ నగర్ కళావతి నగర్ మార్కండేయ నగర్ నెహ్రూ నగర్ తదితర బస్తీలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని బస్తీలలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి ఇండ్లలో ఉన్న బోరు మోటర్ల లో నీళ్లు రావడంలేదని పూర్తిగా మంచినీళ్లపైనే ఆధార పడవలసి వస్తుందని మంచినీళ్లు కూడా వారానికి రెండుసార్లు మాత్రమే గంటలోపే వస్తున్నాయని గతంలో కొద్దిగా మెరుగ్గా ఉండేదని ఎండాకాలం ప్రారంభంలోనే ఇంత ఇబ్బందిగా ఉంటే తర్వాత రోజులు ఊహించుకుంటేనే భయమేస్తుందని నెలకు వేల రూపాయలు ప్రైవేట్ ట్యాంకర్స్ కు పెట్టవలసి వస్తుందని మంచినీటి విడుదలలో కూడ సమయపాలన పాటించడం లేదని డివిజన్లో ఉన్న కొన్ని బస్తీలలో కనీసం ట్యాంకర్ కూడా వచ్చే పరిస్థితి లేదని మంచి నీళ్ల కోసం ప్రైవేటు డ్యూటీలు వదులుకొని ఎదురు చూడవలసి వస్తుందని అన్నారు. మంచినీటి రిజర్వాయర్ కు కూతవేటు దూరంలో ఉన్న బస్తీలలోనే ఈ సమస్య ఉంటే మిగతా బస్తీలలో ఎలా ఉందో అధికారులు ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయాలని అన్నారు. మంచినీటి సమస్య ఈ బస్తీలలో పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనాల్ని సమీకరించి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీజీఎం రాజు కు అందజేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, మల్లారెడ్డి, యాదవ రెడ్డి, కే శీను, కే సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మా ట్రస్ట్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఇటీవల రాయికల్ పట్టణానికి చెందిన గంజికుంట్ల రామలింగం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కేజీల రైస్ మరియు నిత్యవసరాల సరుకులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సందెల విక్రం ట్రస్ట్ సభ్యులు నవీన్ వివేక్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ.

హాజరైన మాజీ జడ్పీటీసీ, గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాయకురాలు బాసు శ్యామల హనుమంతు నాయుడు, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 ( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని బీరెల్లిచౌరస్తా నందు ఎస్ వి ఎస్ బ్యాంక్వెట్ హాల్ లో జోగులాంబ గద్వాల జిల్లా సి హెచ్ ఓ . డివై డిఎంహెచ్వో ఆఫీస్ యం.రామకృష్ణ ఉన్నంత స్థానంలో ఉన్న ఉద్యోగ విరమణ సన్మానం మహొత్సవానికి హాజరై,వారికి పూల బొక్కే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్,శ్రీరాములు,ముని మౌర్య,చిన్న,కామేష్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ కోలుకోవాలని బెంగళూరు లోని బనశంకరి ఆలయం లో పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ శుక్రవారం ఉదయం బెంగళూరు లోని బనశంకరి ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజలు చేయించారు.ఆయన ఆరోగ్యం మేరుగు పడి త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజల్లో ప్రజా నాయకుడిగా తిరగాలని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆకాంక్షించారు.



## ప్రతీ ఒక్కరికి అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## రామాయంపేట్ లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

భద్రాచల రామయ్య కళ్యానానికి తలంబ్రాలు అందజేత రామకోటి రామరాజు నిశ్వార్ధ రామభక్తికి ఘన సన్మానం
మా తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం అదృష్టమన్నా భక్తులు




సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల నిర్వీరామ ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నాడు శిశుమందిర్ స్కూల్ లో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు.అనంతరం విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గత 2సంవత్సరాల నుండి రామాయంపేట్ నుండి భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలను తీసుకెళ్తున్న రామకోటి రామరాజు నిస్వార్ధ రామభక్తి అమోఘం అన్నారు. లక్షల మంది భక్తులను భాగస్వామ్యం చేయడం కృషి, పట్టుదల అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రవేందర్, చంద్రకళ, వనజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.





## మేకల రాజాను అభినందించిన కాలనీవాసులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మండలం ఆత్కూరు గ్రామం కెసిఆర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా ఆధ్వర్యంలో ఒక నెల క్రితం ఇంటి ఇంటికి తాగునీటి సమస్య లేకుండా అధికారులతో మాట్లాడి వారికి తాగునీటి సమస్య లేకుండా చేసినారు. అదేవిధంగా మధిర పట్టణం ముస్లిం కాలనీలో అక్కడక్కడ వీధిలైట్లు లేవు దీనివలన రాత్రి సమయంలో చిన్న పిల్లలు ఆడవాళ్లు తిరగాలంటే చాలా భయంకరంగా ఉంది దీనిపై తక్షణమే స్పందించిన మేకల రాజా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అక్కడికక్కడే వీధిలైట్లు వేయించడం జరిగింది. దీనిపై స్పందించిన కాలనీవాసులు మేకల రాజాను అభినందించారు.

## ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం వెంటనే ఉపసంహరించాలి

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(పాల్వంచ) ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టంను వెంటనే ఉపసంహరించాలని వైద్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేస్తూ జిల్లా వైద్యాధికారి ఎల్ భాస్కర్ నాయక్ (డిఎంహెచ్వో) వినతి పత్రం అందజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్: వైద్య సిబ్బందికి ఇబ్బంది కలిగించే ఆధార్ అటెండెన్స్ సిస్టంను వెంటనే ఉపసంహరించాలని వైద్య శాఖ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ వ్యవస్థ వలన వైద్య సిబ్బందికి తీవ్ర ఒత్తిడి కలుగుతోందని, ఇది వారి పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సమయపాలన నిబంధనలు పాటించడం కష్టంగా ఉందని, ఇది రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి ఆటంకం కలిగిస్తోందని వారు వాపోయారు. వైద్య సిబ్బంది ఆందోళనలు:ఈ కొత్త అటెండెన్స్ వ్యవస్థ వలన మానసిక ఒత్తిడి పెరిగిందని, ఇది వారి పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందని వైద్య సిబ్బంది అంటున్నారు.అత్యవసర పరిస్థితుల్లో కూడా సమయపాలన నిబంధనలు పాటించడం కష్టంగా ఉందని, ఇది రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి ఆటంకం కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్య వైద్య సిబ్బంది పనితీరును ప్రభావితం చేస్తోంది. రోగుల ఆరోగ్యానికి కూడా ఇది ప్రమాదకరంగా మారుతోంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్ ఏవో, జిల్లా జేఏసీ నాయకులు గొంది వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్, నాగభూషణం, బిలాలు, ఎబినేజర్, బి రాంప్రసాద్, కుమారస్వామి, ఉమాదేవి, జే సులోచన, డి రమా కుమారి, పి కళావతి ,బి సుజాత, ఎం సైదా, మరియు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం విలీన సభ సందర్భంగా

రాష్ట్రస్థాయి నూతన కమిటీ ఎన్నిక,గద్వాల జిల్లా వాసి కార్తీక్ కు సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28( ప్రజా గొంతుక ):




తెలంగాణప్రగతిలగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు.. గా దాసు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాబు తెలంగాణప్రగతిశీలగ్రామపంచాయతీ వర్కర్స్ ఐఎఫ్టియు అనుబంధం రాష్ట్ర మహాసభల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా వాసుకి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా... జమ్మిచేడు కార్తీక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పై నిరంతరం పోరాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నేనున్నానని భరోసానిస్తూ తాలుక స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఎదిగిన జమ్మిచేడు గ్రామానికి చెందిన కార్తీక్ నిజోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.అభినందనలతో..జోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాలకు మహర్దశ.
గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు.గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం.మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావు స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిగి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. దశలవారీగా గ్రామంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీ పనులు చేపడతామని పేర్కొన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమని కొనియాడారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫోద్దిన్, ఉపాధ్యక్షులు వేముల రాములు, సీనియర్ నాయకులు మహమూద్ అలీ,ఉప్పు శివకుమార్,అజ్మత్ భాయ్,మామూల వెంకటేష్,దాసరి అంజి,ముసలి అనంతయ్య,చాపల నర్సి,కటిక రాజు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ,పరుశురామ స్వామి దేవస్థానము హుండి లెక్కింపు...

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక):



గద్వాల్ జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ,పరశురామ స్వామి దేవస్థానము యందు హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు వెంకటేశ్వరి -గద్వాల డివిజన్ ఆలయ కార్యనిర్వాహణాధికారిశ్రీ .ఆర్. పురెంధర్ కుమార్ ఆలయ చైర్మన్శ్రీవెంకట్రాములు,ఆలయ కమిటీమెంబర్లు, యునియన్ బ్యాంకు అధికారులు శ్రీకాంత్ రెడ్డి,యస్.సుధాకర్, ప్రమోద్- ఆఫీస్అసిస్టెంట్గాట్ భక్తులు,ఆలయ సిబ్బంది సమక్షంలో నిర్వహించగా “65” రోజులకు గాను రూ” 27,78,778=00 రూపాయలు “మాత్రమే ఆదాయం వచ్చినదని ఇందులో నోట్ల ద్వార-రూ: 25,45,700=00=00 రాగా,నాణెముల ద్వార రూ: 2,33,078=00 వచ్చినది. మొత్తం హుండీ లెక్కింపు ద్వారబిరూ: 27,78,778=00 లు మాత్రమే” వచ్చినదని, మిశ్రమ బంగారం 000-027-000మరియు మిశ్రమ వెండి 000-640-000 వచ్చినదని తెలిపారుఇట్టి హుండీ లెక్కింపుల యందు గత సంవత్సరం ఇదే సమయానికి గాను రూ” 27,28,039 /- వచ్చినది. ప్రస్తుతం గత సంవత్సరంకంటే హుండీల ద్వారా ఆదాయము రూపాయలు సుమారు రూ” 50,739 /- అధికంగావచ్చినదనితెలుపుచున్నాము. పురంధర్ కుమార్ కార్యనిర్వణ అధికారి, శ్రీ వెంకట్రాములు - ఆలయ చైర్మన్ఆలయ కమిటీమెంబర్లు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానం గద్వాలటౌన్(జమ్మిచేడు)జోగులాంబగద్వాలజిల్లా.

# పశుసంవర్ధకశాఖఆధ్వర్యంలో అమ్మతల్లివ్యాధి నిరోధక టీకాలు...

వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

ఇటిక్యాల,ఎర్రవల్లిమండలపశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలోగొర్రెలు,మేకలకు ఉచితంగాఅమ్మ తల్లివ్యాధినిరోధకటీకాలువేయడంజరుగుతుందని,ఈఅవకాశాన్నిరైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనిమండలపశు వైద్యాధికారిణిడాక్టర్.భువనేశ్వరితెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతోమాట్లాడుతూ,ఈవ్యాధివైరస్,ద్వారాసంభవిస్తుందనీ,వ్యాధిసోకినజీవాల్లోజ్వరం,కంటి ముక్కు స్రావాలు ఉండి,శ్వాసతీసుకోవటంలోఇబ్బంది,శరీరం అంతాబొబ్బలుఏర్పడతాయనీ,మేతతీసుకోకుండాజీవాలునీరసించిచనిపోతాయనీ డాక్టర్ భువనేశ్వరి తెలిపారు.వ్యాధిసోకినజీవాలనుండిఇతరజీవాలకుప్రత్యక్షణ వైరస్ సోకుతుందనీ వ్యాధసోకినజీవాలలాలాజలం,మూత్రం,మలం,చర్మంయొక్కస్కాబ్స్,అలాగే కీటకాలు, ఈగలవల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుందనీ ఆమె తెలిపారు. వ్యాధి సోకిన జీవాలను వేరు చేసి, లక్షణాలను బట్టి వైద్యం అందించాల్సివుంటుంద ఉంటుందని డాక్టర్ భువన తెలియజేశారు.కావున(3 )నెలలవయస్సుపైబడినఅన్నిజీవాలకు టీకాలు వేయించాల నీమరియుషెడ్లనుశుభ్రంగా వుంచుకొని,కీటకాలు ఈగలు రాకుండా పొగ వేయడంద్వారాఅరికట్ట వచ్చునిశు క్రవారంకొండేరుగ్రామంలో(800)జీవాలకు ఉచితంగాఅమ్మ తల్లివ్యాధినిరోధకటీకాలువేయటం జరిగిందనీ డాక్టర్.భువనతెలియజేశారు.ఈకార్యక్రమంలోవిజయ్ భాస్కర్,దేవన్న,మండల పశు వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు



# ఎస్ స్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గం.

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎస్ స్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గమని సిపిఐ పార్టీ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ...ఎ స్సి కార్పొరేషన్ లో 2020-21 సంవత్సరం నుండి ఎంపికయిన లబ్ధిదారులకు రేపో మాపో రుణాలు ఈ ఆర్థిక సంవత్సరం మార్చి లో అకౌంట్ లలో జమచేస్తారని ఎదురు చూశారని అన్నారు. ఇది ఇలా ఉండగా అసలుకే ఎసరు పెట్టారని కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడినట్లు గత నాలుగు సంవత్సరాలు ఊరించి నిధులు ఇవ్వకుండా సంవత్సరం పేరు మార్చి రాజీవ్ యువ వికాసం పేరున లబ్ధిదారుల నిరీక్షణకు నీళ్లుచల్లారని అవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో నైనా సబ్సిడీ నిధులు జమ చేస్తారనుకొంటే నాలుగు సంవత్సరాల నుండి ఎంపికయినా లబ్ధిదారులు దరఖాస్తులు ఆకస్మాత్తుగా కంప్యూటర్ సర్వర్ లో రిజెక్ట్ చేయటం వలన వారి నెత్తిన పిడుగు పడ్డట్టు అయిందని అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, ఇంకోవైపు వయోపరిమితి దాటి కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో కనీసం ఎస్ సి కార్పొరేషన్ ద్వారా నైనా స్వయం ఉపాధి పొందే యూనిట్ లు పెట్టుకొందామని దరఖాస్తు చేయగా అధికారులు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఆనాటి నుండి కళ్ళు కాయలు కాచే దాకా ఎదురు చూస్తున్నా.వారి భావి భవిష్యత్ కు రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకం రచించి తిరిగి మరలా వారినే దరఖాస్తు చేయమనడం హాస్యాస్పదం అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ లో జిల్లావ్యాప్తంగా వివిధ యూనిట్ లకు సుమారు 6 వేల మంది దరఖాస్తు చేశారని అన్నారు. నైపుణ్యం లేనివారిని నైపుణ్యం ఉన్న వారిని వేరుచేసి అంబేద్కర్ భవనంలో 01 జులై 2021 న ఇంటర్వ్యూ లు నిర్వహించదని తెలిపారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం సుమారు 600 మందిని ఎంపిక చేశారని, వారిలో నైపుణ్యంలేని వారికి శిక్షణ కూడా ఇచ్చారని అన్నారు. ఆఘ మేఘాల మీద 26 నవంబర్ 2022 న అందరికి కవరింగ్ లెటర్స్ ను కూడా ఇష్యూ చేసి నేటికీ సబ్సిడీ నిధులు అకౌంట్లలో జమచేయకుండా దరఖాస్తులను తిరస్కరించి మరలా కొత్తగా దరఖాస్తు చేయమనడం దుర్మార్గమని అని దళిత మేధావులు నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా గత 2020-21 నుండి ఎంపిక అయిన లబ్ధిదారులు దరఖాస్తు లను యధావిధిగా పునరుద్దరించి సబ్సిడీ నిధులు మంజూరు చేయాలని మరలా వారు దరఖాస్తు చేయకుండా మినహాయించాలని కోరారు.ఇప్పటికైనా నిరుద్యోగుల ఆవేదన అర్థం చేసుకొని ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.



# సోషల్ ఉపాధ్యాయుడు పదవి విమరణ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలంలోని ర్యాకలదేవ్ పల్లి గ్రామంలో ఎంపి యుపి ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఏ సోషల్ ఉపాధ్యాయుడు పదవి విమరణ పొందినందున వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేంద్ర చారి, కాంప్లెక్స్ హెచ్ఎం జి దేవేందర్ రావు అన్ని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు , ఉపాధ్యాయుల వారు మిత్ర బృందం రఘుకిషోర్, మధు ఇంథర మిత్ర బృందం, స్థానిక పాఠశాల హెచ్ఎం వేణు కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి -మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు - పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి

**-టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట**




తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి గారికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో కిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి గారు 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు..

# టీజీ ఆర్ జె సిసెట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం.

బీచుపల్లి గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాస్ ప్రకటన.
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక):



.....టి జి ఆర్ జె సి సెట్ 2025 ప్రవేశాల కోసం పదవ తరగతి బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చని.. బీచుపల్లి గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాల, ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, గ్రూపులకు గాను ప్రవేశ అర్హత పరీక్ష కోసం ఆసక్తిగల పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. బాలికలు బాలురు కలిపి 35 తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం %స్త్రతీయి.ఎ.ఎస్త్రస్త్ర. స్త్రశీజ. అఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. రూ 200 రూపాయలతో దరఖాస్తు రుసుముతో 24 మార్చి 2025 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ రమణ కుమార్ నేతృత్వంలో ప్రవేశ పరీక్ష మే 10 2025 శనివారం రోజున ఉంటుందని తెలిపారు. మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అని కోరారు. వివరాలకు 040-24734899 ఈ నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు. బీచుపల్లి 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న బాల బాలికలు టీజీ ఆర్ జె సి సెట్ -2025 ఇంటర్ మొదటి విద్యా సంవత్సరం కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రధాన చార్యులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ బి శ్రీనివాస్ బాలబాలికలను కోరారు. తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం కోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని బాలికలకు (బాలానగర్ ) బాలురకు (బీచుపల్లి ) జూనియర్ కళాశాలలో ప్రవేశ పొందే అవకాశం ఉందన్నారు. ఈనెల 24 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష 10/05/2025 రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్ష కొనసాగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలోని వద్ది రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వేముల యాదయ్య సైదిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత ఉపయోగించుకోవాలి

వరంగల్ తూర్పు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు కలకొట్ల యాకూబ్ ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోసం రూ.8వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది.రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.లక్షల వరకు ఆర్థిక సాయం వేయనుంది.ఎస్సీ,ఎస్టి,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వరకు ఆన్లైన్లో దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు.60 నుంచి 80 శాతం వరకు రాయితీలు ఒక్కో లబ్ధిదారుడికి రూపాయలు 4 లక్షల వరకు మంజూరు. కావలసిన పత్రాలు:1. ఆధార్ కార్డు 2.రేషన్ కార్డ్ 3.ఆదాయ ధ్రువపత్రం 4.కుల దృవపత్రం 5.ఫోటో 6.బ్యాంక్ అకౌంట్ బుక్ 7.ఫోన్ నెంబర్ ముఖ్య గమనిక.....రేషన్ కార్డులో పేర్లు ఉన్నవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.60 వేల రుణాన్ని అందిస్తుంది.వీరు ఒక్క రూపాలు కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు.ఇలాంటి వ్యాపారులకు సబ్సిడీ రాయితీతో రుణాలను మంజూరు అలాగే,ఈ లోపు యూనిట్లకు గతంలో 20 శాతం రాయితీ ఉంది.ఇప్పుడు 30 శాతానికి పెంచారు.అంటే రూ.లక్ష లోపు యూనిట్ కోసం కేవలం రూ. 10 వేలు చెల్లిస్తే సరిపోతుంది.రూ 1-2 లక్షల లోపు చేసే యూనిట్లకు రాయితీ 80 శాతం ఇచ్చారు.రూ. 2-4 లక్షల యూనిట్లకు రాయితీ10 శాతంగా నిర్ణయించారు.స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త (ప్రభుత్వం సొంత వాటాను పెంచడంతో చాలా మందికి ఆర్థికంగా సహాయం అందుతుంది.ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. కావున ప్రతి పథకాన్ని ఉపయోగించుకోవాలి అని కలకోట్ల యాకూబ్ అన్నారు.

# వృత్తిని నమ్ముకోవాలి.

ప్రతి వృత్తిదారులకు జయన్న విజ్ఞప్తి,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 ( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలో నది అగ్రహారం కి చెందిన మంగలి జయన్న జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండుకు ఎదురుగా జయకృష్ణ హెయిర్ కటింగ్ షాప్ ఉన్నది. జయన్న గత 45 సంవత్సరాల నుండి తనదైన శైలిలో మంగలి వృత్తి నైపుణ్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వృతి అనేది వృతి దారులకు దైవమే మా వృత్తి జీవనాధారం అంటూ... తనదైన మంచి నైపుణ్యంతో కటింగ్ చేస్తూ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రజల నుండి మన్నానాలు పొందుతున్నారు. పెద్దమనిషికి తన వృ తి పనిలో గతం నుండి ఇప్పటివరకు ఎక్కడ అలసట అనేది లేదు ఇయన వయసు 67 సంవత్సరాలు తదుపరి ప్రభుత్వం నుండి వృ త్తిదారులకు వాళ్ళ పనిముట్లు, అలాగే ప్రతి సంవత్సరం లోన్లు ఇస్తే చాలా బాగుండేది అన్నారు. లేని వాళ్లకు ప్రభుత్వ సహాయం చేస్తే బాగుంటుంది అన్నారు. నేడు జిల్లా కేంద్రంలో ప్రజా గొంతుక వార్త వెలుగు చూసింది.

# ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి నూతన జిల్లా కమిటీ ఎన్నిక.

జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగర రజనీకాంత్ , సహాయ కార్యదర్శి దామెర కిరణ్ లు హాజరైనారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా నాలుగోవ మహాసభలలో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబెర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు,కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి పేద మధ్యతరగతి విద్యార్థులు వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది కావున భోజన పథకాన్ని జూనియర్ కళాశాలలో అందించాలి.తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో ఫీజుల దోపిడీ అధికంగా వసూలు చేస్తూ విద్యా వ్యాపారంగా చేస్తున్న కార్పొరేట్ కళాశాల పైన చర్యలు తీసుకొని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.పెద్దపల్లి జిల్లాలో హాస్టల్స్ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి విద్యార్థులు సౌకర్యవంతం లేని హాస్టల్ గదులలో చదువుని అభ్యసిస్తున్నారు, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించి సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు,ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఆర్ల సందీప్, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల ప్రశాంత్, ఎంపికయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులు, బందెల రాజ్ కుమార్ సహాయ కార్యదర్శులు, మామిడిపెల్లి అరవింద్, కమిటీ సభ్యులుగా ఆదిత్య,రాజు ,మణిరత్నం, అభిరామ్,శివ లు ఎన్నుకున్నారు.



# ఆరుట్ల గ్రామంలో కూరగాయల మార్కెట్ శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో కూరగాయల మార్కెట్ శంకుస్థాపన, నోములలో పిఎసిఎస్ ప్రాంగణ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనలు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరు అయ్యారు. పిఎసిఎస్ మంచాల సర్వసభ్య సమావేశం వేదిరే హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి, వేదిరే హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సంఘాలు అంటేనే గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి రైతులకు రైతు కూలీలకు రైతాంగానికి రేక్కాడితే డొక్కాడైనటువంటి పేద ప్రజానీకానికి అందరికీ కూడా అవసరం వచ్చే సొసైటీ ఈ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అన్నారు. ఈ వ్యవసాయ సహకార సంఘం లో దాదాపు 6000 మంది సభ్యులు ఉన్నారు. ప్రతి ఒక్కరికి కూడా అవసరం వచ్చే విధంగా ఈ కూరగాయల మార్కెట్ ను కట్టేటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దాదాపుగా 50 లక్షల రూపాయలతోని అందరికి అవసరమొచ్చే విధంగా ఈ గ్రామంలో ఉండేటువంటి రైతాంగానికి రైతు కూలీలకు గ్రామ ప్రజలకు అందరికీ అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ఒక మంచి అధునాతనమైన మార్కెట్ ను కడితే మన గ్రామంలో ఉండేటువంటి అందరు కూడా పండించిన పంటలు మార్కెట్లో ,నిత్యవసర సరుకులను కూడా అమ్ముకునే విధంగా ఈ మార్కెట్ ను తయారు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్,ఎదుల పాండురంగ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి , వింజమూరు రాంరెడ్డి, జనిగేవెంకటేష్, ధనరాజ్ గౌడు, ఓబీసీ చైర్మన్ సుబ్బారి పాండు మల్లిక , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ అధికారులపై హత్య నేరము ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి:-సంఘీ ఎలేందర్

తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



దివి:28/3/2025 దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ.ఎలేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కాశిబుగ్గ శాంతినగర్ లో దళిత సామాజిక వర్గంనికి చెందిన పర్లపల్లి శ్రీనివాస్ వయస్సు :37 దివి:27/3/2025 ప్రైవేట్ ఫైనాన్స్ అధికారులు ఈఎంఐ కట్టే స్తోమత లేని వాడివి ఎందుకు లోను తీసుకున్నావు రా నీది ఒక బతుకేనా అంటూ అవమాన పరుస్తూ పలుమార్లు ఒత్తిడి చేయడం వలన ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడమైనది దీనికి బాధ్యులైన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ అధికారులపై అత్యా నేరంతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని అలాగే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చి రాత్రనక పగలనక ఫైనాన్స్ తీసుకున్న వారి ఇంటి మీదికి మహిళలను తీసుకువెళ్లి దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటే అవమానాలకు తాళలేక ఎందరో చనిపోతున్నారు.గతంలో మైక్రో ఫైనాన్స్ అధికారులు చేసిన ఆకృత్యాలను గుర్తు చేస్తున్నారంటూ.ప్రైవేట్ ఫైనాన్స్ వారి ఆగడాలను వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# యువతస్వయంఉపాధి కోసంరాజీవ్, యువవికాసం పథకాన్ని, సద్వినియోగం చేసుకోండి.

జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణరాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనారిటీ ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకుచెందిననిరుద్యోగయువతకుస్వయంఉపాధిఅవకాశాలు కలిపించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ తెలిపారు.అర్హులైనఅభ్యర్థులు05.ఏప్రిల్2025 లోపు ఓబి ఎంఎంఎస్ పోర్టల్ ద్వారా తమకు వర్తించేసంబంధితకార్పొరేషన్‌లో ఆన్‌లైన్ దరఖాస్తుచేసుకోవాలన్నారు.కార్పొరేషన్లవారీగా పథకాల వివరాలు పోర్టల్‌లోపొందుపర్చబడినందున,దరఖాస్తుదారులుజాగ్రత్తగాపరిశీలించితమఅర్హతకుఅనుగుణంగాపథకాన్నిఎంచుక కోవాలనికలెక్టర్,తెలియజేశారు.ఈ పథకానికి గ్రామీణప్రాంతాల్లోవారికి ఆదాయంరూ.1.50లక్షలలోపు,పట్టణ,మున్సిపాలిటీ,నగరపంచాయతీల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయేతరపథకాలకువయస్సు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకువయస్సు21-60సంవత్సరాలువయస్సుపరిమితిగాఉండగాఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హతఉంటుందనికలెక్టర్ సంతోష్ తెలిపారు. ఒంటరిమహిళలు,వితంతువులు,వికలాంగులకుఈపథకంఅమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందనికలెక్టర్సంతోష్అన్నారు.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్,కార్డు,ఆదాయధృవీకరణపత్రం,కులధృవీకరణపత్రం,పాన్ కార్డు,పాస్‌పోర్ట్,సైజుఫోటో,వ్యవసాయసంబంధిత పథకాల కోసం పట్టా పాసుపుస్తకం,దివ్యాంగులకోసంసదరంసర్టిఫికెట్ దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైనధృవపత్రాలు ఉండాలని కలెక్టర్ సూచించారు.స్వయం ఉపాధికిప్రభుత్వరాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.యూనిట్ ధర రూ.50,000/- లోపు ఉంటే 100% రాయితీ, రూ.50,001-రూ.1,00,000వరకు90%రాయితీ10%బ్యాంకురుణం,రూ.1,00,000-రూ.2,00,000వరకు80%రాయితీ,20%బ్యాంకురుణం,రూ.2,00,000-రూ.4,00,000 వరకు70%రాయితీ,30%బ్యాంకురుణంలభిస్తుందనికలెక్టర్,సంతోష్ తెలిపారు.మైనర్ఇరిగేషన్,పథకాలకోసంబ్యాంకురుణంలేకుండా100% రాయితీఅందుబాటులో ఉంటుందనిఆయనతెలిపారు. దరఖాస్తును ఓబి ఎంఎంఎస్పోర్టల్,నుంచి డౌన్‌లోడ్చేసుకునిఅవసరమైనధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి లేదామున్సిపల్,కమిషనర్,కుసమర్పించాలనీ కలెక్టర్,తెలిపారు.అభ్యర్థులు ఏవైనా సందేహాల నివృత్తి కోసం మండల పరిషత్అభివృద్ధిఅధికారి కార్యాలయం లేదా ఎస్సీకార్పొరేషన్,కార్యాలయంనుసంప్రదించాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్,తెలియజేశారు





## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్ ల ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి వస్తే సమగ్ర పురోగతి

స్థానిక సంస్థల్లో యువత పోటీ చేయాల్సిన అవసరం పారదర్శక పాలనకు విద్యావంతులైన యువతే మార్గం ప్రజల సమస్యలకు యువ నాయకత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం సాంకేతికత, డిజిటల్ సేవల వినియోగం రాజకీయాల్లో కీలకంవారసత్వ రాజకీయాలను ఎదుర్కొని యువత ముందుకు రావాలిస్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు యువతకు మద్దతుగా నిలవాలి "నేటి యువతే రేపటి నాయకులు" %-% వి. జానకి రాములు గౌడ్ ప్రజా గొంతుక/షాద్ నగర్




రంగారెడ్డి: స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేస్తే సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయి. యువతలోని శక్తి, కొత్త ఆలోచనలు, నిబద్ధత రాజకీయ వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని సమాజ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.పాలనలో యువత పాత్ర కీలకంప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావడం అత్యవసరం. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సేవలు, పారదర్శక పాలన వంటి మార్పులు రావాలంటే యువత పాలనలోకి రావాల్సిందే. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో సమర్థవంతమైన పాలన కోసం యువత చురుగ్గా పాలిటిక్స్‌లో పాల్గొనాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.ప్రజల సమస్యలకు పరిష్కారంస్థానిక సమస్యలు నీటి సరఫరా, రహదారులు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత లాంటి అంశాలు ప్రజల జీవితాలకు ముడిపడి ఉంటాయి. యువ నేతలు నూతన ఆలోచనలు, సమర్థవంతమైన పాలన ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపగలరు.నాయకత్వ లక్షణాలు - భవిష్యత్తు రాజకీయాలకు మార్గంయువత రాజకీయాల్లోకి రావడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఇది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదిగే అవకాశాన్ని కల్పిస్తుంది. అయితే, ప్రస్తుతం స్థానిక సంస్థల్లో వారసత్వ రాజకీయాలు కావడం, యువతకు పోటీ చేసే ఆర్థిక వనరులు లేకపోవడం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.యువతకు ప్రోత్సాహం అవసరంయువత రాజకీయాల్లోకి రాకుండా ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ప్రత్యేక అవకాశాలు, రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు యువ నాయకత్వ అభివృద్ధికి మద్దతుగా ఉండాలి."నేటి యువతే రేపటి నాయకులు" అన్న దృష్టితో సమాజం మార్పు కోసం యువత ముందుకు రావాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని లింగంధన గ్రామానికి చెందిన వి. జానకి రాములు గౌడ్ సూచించారు.



## రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చి 28:మెదక్ జిల్లా.నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నివాసంలో నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం జరిగింది వారితోపాటు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి వెళ్లడం జరిగింది.వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, రవి నాయక్ పాల్గొనడం జరిగింది.



## గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

ప్రజాగొంతుక,చౌడాపూర్:శుక్రవారం రోజున మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చెంచు వెంకటయ్య,కావలి చెన్నయ్య,కొల్లి చెన్నయ్య,కొల్లి రవి,కృష్ణయ్య,నర్సిములు,శ్రీనివాసులు, చాకలి అంజయ్య,ఎం లక్ష్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



## వన భోజనాలలో పాల్గొన్న సబితాఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడన్గ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో డ్వాక్రా మహిళలు ఎర్పాటు చేసిన వన భోజనాలలో పాల్గొన్న మాజీ మంత్రివ మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ : - కార్తీకమాసములో బంధువులు, స్నేహితులతో కలసి చెట్ల నీడలో (ప్రత్యేకించి ఉసిరి చెట్టు నీడన) కలసి భోజనం చేయటాన్ని వన భోజనం అంటారని. ప్రకృతితో మన బంధాన్ని గుర్తుచేసుకునే రోజుగా చెప్పవచ్చున్నారు. వన భోజనాలు చేయడంవలన మన ఆరోగ్యం మాత్రమే కాదు, ప్రకృతిని కాపాడుకున్న వాళ్ళం అవుతామని. పర్యావరణ పరిరక్షణ అనే భావన ఈ వనభోజనాలలో అంతర్లీనంగా ఉందని. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందనే సందేశం ఈ వనభోజనాలలో దాగి ఉందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## విద్యాభివృద్ధికోసంనిరంతరం కష్టపడినమహాపురుషుడు...

జ్యోతిరావుపూలేజయంతినిజయప్రదంచేయాలి.

బిఎస్పి జిల్లాఅధ్యక్షుడు ఆకే పోగు రాంబాబు.

మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను విజయవంతంచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగురాంబాబుఅన్నారు.ఈమేరకుశుక్రవారం జిల్లా కేంద్రంలోనిడాక్టర్‌బి.ఆర్‌అంబేద్కర్‌చౌరస్తాలోమహాత్మజ్యోతిరావుబాపూలేజయంతివేడుకలనుపురస్కరించుకొనిపార్టీనాయకులఆధ్వర్యంలోకరపత్రాలనువిడుదలచేశారు.అనంతరంఆయనమీడియాతోమాట్లాడుతూ,దేశంలోవిద్యాభివృద్ధిజరగాలనేఉద్దేశంతోహంటర్ కమిషన్ సంప్రదించి విద్యకోసంనిరంతరంకృషిచేసినమహాపురుషుడుమహాత్మజ్యోతిరావుబాపూలేఅనిఆగిపోగురాంబాబుఅన్నారువిద్యద్వారానేసమాజంలోమార్పువస్తుందనివిద్యద్వారానేకులనిర్మూలనజరుగుతుందని భావించినగొప్పసంఘసంస్కర్తమహాత్మజ్యోతిబాపూలే అని ఆయన అన్నారు.బడుగు,బలహీన వర్గాలప్రజలకొరకువిద్యనునేర్పించాల్సినఅవసరంఉందనిభావించి,చిన్నతనంలోనేసావిత్రిబాయిపూలేనివివాహమాడిఉపాధ్యాయురాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలేకి చెందుతుందనిరాంబాబు అన్నారు. మహాత్మ జ్యోతిరావుబాపూలేదంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలుకృషిచేశారనిఈసందర్భంగావారిసేవలనురాంబాబుకొనియాడారు.అలాంటిత్యాగమూర్తులనుస్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైఉందనిఆయన అన్నారు.మహాత్మాజ్యోతిరావుబాపూలేజయంతి వేడుకలను 11ఏప్రిల్ 2025నవడ్డేపల్లిమండలంశాంతినగర్,పట్టణంలోనిర్వహించడంజరుగుతుంధని,ఆయనఅన్నారు.బహుజనసమాజ్పార్టీనాయకులుకార్యకర్తలు,హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలోజిల్లాఉపాధ్యక్షుడుమణికుమార్,అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశివర్మ తేజ,అలంపూర్,అసెంబ్లీప్రధానకార్యదర్శికోళ్లమోహన్,రాజు,అలంపూర్,అసెంబ్లీకోశాధికారిరాజారత్నం,రాఘవేందర్,గౌతమ్,బాలు,తిమోతీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సామాజికవేత్త పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గడ్డమీది శ్రీనివాస్ కుటుంబాని పరామర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి, ఆర్థిక సాయం గా 5000 అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బుడిగే రామచంద్రం ,కొక్కలకొండ లింగం, చొప్పరి కొమురయ్య సాదరవైన మహేందర్ ,వస్పరి నర్సింలు, గుండెని సిద్ధులు ,మహేష్, నీల పాపయ్య ,మామిడి ఐలయ్య, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ రెండు పార్టీలు ఓవైసీ బ్రదర్స్ మెప్పు కోసం పని చేసే పార్టీలే

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పనుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు మద్దతుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమ రెడ్డి మరియు గంగాపురం వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాణీ రుద్రమ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఓవైసీ బ్రదర్స్ మెప్పుకోసం పనిచేసే పార్టీలే తప్ప పేద ప్రజల అవసరాలు పట్టించుకునే పార్టీలు కావని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే పాలన కొనసాగిస్తున్నారని, అప్పుల మీద అప్పులు చేస్తూ దాని భారాన్ని పేద ప్రజలపై పన్నుల రూపాన వసూలు చేసి పీడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పేద ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను మరిచారని అన్నారు. పెంచిన ఇంటి పన్నులను తగ్గించేంతవరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని పేదల పక్షాన పోరాడే భారతీయ జనతా పార్టీ ఎక్కడ వెనుకడుగు వేయదని తెలిపారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి పేద ప్రజల పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీవాసులు పాల్గొన్నారు.



## మానవత్వం పరిమళించినవేళ..

మృతురాలి తనయుడు బాలరాజు కు ఆర్థిక సాయం

మాజీ సర్పంచ్ పడెగల్ల లక్ష్మీ ఆనంద్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన సుల్తాన్ పూర్ బాల్ రాజు తల్లి అంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.అంత్యక్రియల నాడు అందుబాటులో లేకపోవడం బాధాకరంగా ఉందని తెలిపారు.ఈ విషయం తెలుసుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లిన మాజీ సర్పంచ్ పడెగల్ల లక్ష్మీ ఆనంద్ వెంటనే స్పందించి మృతురాలు తనయుడు బాల్ రాజు కుటుంబానికి ఖర్చుల నిమిత్తం 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి గ్రామ సహాయకులుగా మీకు అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండా రాజు, ఈడిగి యాదగిరి,కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## రుణ మాఫీ చేయాలని మాజీ మంత్రికి వినతి పత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో అందరికీ రుణ మాఫీ కాలేదు అని , రైతు భరోసా ను అందరికీ వెంటనే వేయాలి అని ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నరసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం మీర్పేట్ లోని క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ :- ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ పరిధి లోని బాలాపూర్ , సరూర్ నగర్ లలో సంఘం యొక్క సర్వ సభ్య సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందని, సమావేశములో నాదర్ గుల్, కుర్మల్ గూడ , బడంగ్ పేట్ రైతులు పాల్గొని ఋణ మాఫీ, రైతు బరోస ఇవ్వడము లేదని సమావేశము జరగకుండ అడ్డుపడినారు.మా సంఘంలో 321 మంది కి రూ . 212, 52, 872 మాఫీ కొరకు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. కానీ 221 మంది రైతులకు రూ. 138, 72, 188 మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఇంకా రుణమాఫీ కానీ వారు 140 మంది రైతులు ఉన్నారని రూ .73 80 684 మాఫీ కావలసి ఉందని తెలిపారు. మాఫీ అయ్యేటట్లు చూడాలని సబిత ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- రాష్ట్రంలో ఎక్కడ కూడా రైతుబంధు గానీ రైతు రుణమాఫీ గాని జరగలేదని అన్నారు. ప్రభుత్వము గొప్పలకు పోయి అందరికీ రుణమాఫీ చేశామని చెప్తుందన్నారు. దాదాపు 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రాంరెడ్డి, బిమిడి జాంగా రెడ్డి, నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి , బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన

సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్

ప్రజా గొంతుక మార్చి 28 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లును మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం మండల పరిధిలోని జగన్నాథపురంలో చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ.దేశ ముస్లిం సమాజం,ప్రతి పక్షాలు,పౌర సంఘాల అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రస్తుత సమావేశాల్లోనే బిల్లును ఆమోదింపజేసుకోవాలని మోడీ సర్కార్ కుట్ర పన్నిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బిల్లును అడ్డుకొని ఆమోదం పొందకుండా చూడాలన్నారు.ఎన్నికల సమయంలో ఈనేతలు ముస్లిం సమాజానికి చేసిన వాగ్దానాలను ఆయన గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా ముస్లిం సమాజంలో ఇంత ఆందోళన వ్యక్తమవుతున్నా ఇంతవరకు చంద్రబాబు తన వైఖరిని స్పష్టంగా ప్రకటించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఏమాత్రం తేడా జరిగినా సుదీర్ఘ దేశవ్యాప్త నిరసనలు, %శ్రీ%ఆందోళనలు,పోరాటాలకు ముస్లిం సమాజం సిద్ధమై ఉందన్నారు.కార్యక్రమంలో అబ్దుల్ జబ్బార్,జమీర్,షబ్బీర్,వాజిద్,యాఖూబ్,బాజీబాబా, మౌలానా,ఖన్నా,జమాల్,జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబాపు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాను మాజీమంత్రి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని తుమ్మలూరు గ్రామ వాసి కీర్తిశేషులు ఎర్రబాపు ఇశ్రాయేలు కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చిన సబితా ఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## గోర్ బోలి భాషను 8 షెడ్యూల్ లో ఛేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయం

గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సిఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి28) సూర్యాపేట: ఎన్నో ఏళ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి. ధారాసింగ్ లు అన్నారు. లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుంటుందని నమ్మకం తమకు మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే గోర్ భోలి భాషను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేయడాన్ని యావత్ గిరిజన జాతి హర్శిస్తుందన్నారు. గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్య నాయక్, అజయ్ నాయక్, జి.హుస్సేన్ నాయక్, వి.వెంకన్న నాయక్, తావుర్య నాయక్, అమ్రు నాయక్, పాండు నాయక్, మహేందర్ నాయక్, బి. సైధా నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి...

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల వీరేశంపకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, సత్తయ్య, సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంతం వారి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గఇంచార్జీసరితమ్మ...

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం త్రైతసిద్ధాంతము వారి తెలుగు క్యాలెండర్ ఉగాది పర్వదినం సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా ఆవిష్కరించారు... అనంతరం సరితమ్మ మాట్లాడుతూ... గద్వాల జిల్లా ప్రజలందరికీ మొదట ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.భగవద్గీత లోని ప్రతి శ్లోకం పేదరిక పరిధిలోని ధర్మంలోని తెలియజేస్తాయి తప్ప ఏ శ్లోకం శరీర పరిధి దాటి చెప్పలేదని దేహంలో కొలగల సోలార్ సూక్తులు వివరాలను తెలుపుకున్నదే భగవద్గీత విషయమానాలందరికి నిమిత్తం శాసన రూపముగానున్న శాస్త్రం, ఇది మత గ్రంథం కాదని,దైవ గ్రంథమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూంకుంట కృష్ణయ్య గౌడ్,జనార్థన్ రెడ్డి, బి.ఆర్.ఇమ్మనేయిల్,జమ్మిచేడు రాము, పాల్వాయి అయ్యప్ప, సత్యం,త్రైత సిద్ధాంత కమిటీ చైర్మన్ బీచుపల్లి, వెంకటేష్లు తదితరులు ఉన్నారు.



# విజయవంతంగా మహిళా టైలర్స్ శిక్షణ కార్యక్రమం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్ కుట్టడం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తో అదనపు నిధుల నుండి జిల్లాలో 3 చోట్ల ఏర్పాటు చేయబడిన మహిళా టైలర్స్ శిక్షణ కొరకు 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ మార్చి 22 నుండి 31 వరకు సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ %ఔ% అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ %ఔ% అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ గత 7 రోజుల నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం డి ఆర్ డి ఓ పరిశీలించారు.



## రాజీవ్ యువ వికాసం. పథకం హెల్ప్ డెస్క్ ఏర్పాటు. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కలెక్టర్. జిల్లా కార్యాలయం లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం. స్వయం ఉపాధి పథకాలకు కామారెడ్డి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు మైనార్టీ వర్గాలకు.చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సమయంలో ఏమైనా ఇబ్బందులు అయితే పరిష్కరించుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డేస్ కు.జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అంటే హెల్ప్ డెస్క్ జిల్లాలలో ని ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు మరియు దరఖాస్తుదారుడుకు కావాల్సిన అన్ని రకాల ధ్రువపత్రాలను తొందరగా అందించాలని తాసిల్దార్లను కలెక్టర్ అదేశించారు.

## క్రీడలతో స్నేహ భావం పెరుగుతుంది

ప్రజాగోంతుక న్యూస్



గుర్రంపోడ్,

క్రీడలతో స్నేహ భావం పేరుగుతుందని మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం వలన క్రీడాకారుల మధ్య స్నేహభావం పేరుగుతుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రికెట్ నిర్వహకులు షేక్ మౌలానా, వెలుగు సత్యనారాయణ మాట్లాడుతూ క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయి నంచి 26 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలుగపురి కరుణాకర్ రావు, షేక్ సయ్యద్ మియా, జాల చిన్న సత్తయ్య యాదవ్, పగిళ్ల లాలయ్య, గుండెబోయిన కిరణ్, చాడ చక్రవర్తి, మన గ్రోమోర్ మేనేజర్ వడ్డెగోని సైదులు గౌడ్, రావుల ఏడుకొండల్, కునూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, వెలుగపురి రాంబాబు రావు తదితరులు పాల్గొన్నారు

## దొంతి గ్రామానికి విద్యుత్ దీపాలను అందజేసిన చుక్క శ్రీనివాస్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 28:మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామ ముద్దుబిడ్డ ఆశాజ్యోతి గ్రామ అభివృద్ధి ప్రదాత శ్రీ చుక్క శ్రీనివాస్ తన స్వంత నిధులతో గ్రామ ప్రధాన కూడలిలో తో పాటు మరియు వారాంతపు సంత జరిగే స్థలం శ్రీ శ్రీ దుర్గమ్మ ,పోలేరమ్మ ఆలయ సమీపంలో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్క శ్రీనివాస్ గారితో పాటు మాజీ ఎంపీటీసీ యాదగిరి, మల్లవరం వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, కొత్త యాదగిరి,నల్ల రాములు,నీరుడి స్వామి,అంబిగారి నర్సింలు,దాస్ల నర్సింలు, భీమగారి పోచయ్య,గోత్రాల బాలయ్య,కోదాస్ స్వామి,చుక్క సుధాకర్, నక్క శ్రీధర్ తో పాటు గ్రామ వారంతాపు సంతలో వున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ చుక్క శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# చేనుకు - సేవ" కార్యక్రమం ద్వారా రైతులకు మేలు

### తుమ్మల యుగంధర్ ప్రారంభించిన గొప్ప ప్రయోగం

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరోరైతులకు పంట రాబడి ఆదాయం పెంచాలి అనే ఉద్దేశంతో యువ నాయకులు తుమ్మల యుగంధర్ చేపట్టిన “చేనుకు - సేవ” కార్యక్రమాన్ని రఘునాథపాలెం మండలం మంచుకొండ - బూడిదంపాడు చెరువులో ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా చెరువు పూడిక తీయడం వల్ల భూగర్భ జల సాంద్రత పెరగడంతో పాటు నీటి ఎద్దడి సమస్య నుంచి రైతులు రక్షణ పొందవచ్చు. అంతేకాకుండా, సారవంతమైన చెరువు పూడిక మట్టిని పొలాలకు వినియోగించుకునే అవకాశం లభిస్తుంది.చెరువు పూడిక మట్టి వినియోగం వల్ల లాభాలు వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల:చెరువు పూడిక మట్టిని పొలాల్లో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా:పూడిక మట్టిని జీవ ఎరువులుగా ఉపయోగించుకోవడం వల్ల 50% వరకు రసాయనిక ఎరువుల (యూరియా, %ణ్సూా%) వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.పంట దిగుబడి పెరుగుదల:ఈ ప్రక్రియ ద్వారా పంట దిగుబడి 15% %-% 20% పెరిగే అవకాశం ఉంది, తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది.భూగర్భ జలాల పెరుగుదల:చెరువుల పూడిక తీత కార్యక్రమం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు మెరుగుపడతాయి, ఇది భవిష్యత్ తరాలకు చాలా ఉపయోగకరంగా మారుతుంది.”చేనుకు - సేవ” కార్యక్రమం రైతులకు పంట ఉత్పత్తిలో అద్భుత ఫలితాలను అందించడంతో పాటు, సుస్థిరమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు తోడ్పడుతుందని తుమ్మల యుగంధర్ తెలిపారు.

## ఏప్రిల్ 21.22 నాడు కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి. కే. రాజు ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 .22 తేదీలలో శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాజు తెలిపారు.రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.వలస కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపెనీల యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే కాలంలో ప్రసంగటితరంగా కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారురాష్ట్ర మహాసభల మొదటి రోజు ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ర్యాలీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.




## ప్రభుత్వ భూములను కాపాడండి

### శంషాబాద్ డిప్యూటీ తహసిల్దార్‌కు సీఐటీయూ వినతిపత్రం

ప్రజా గొంతుక/రాజేంద్ర నగర్, ప్రతినిధిశంషాబాద్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ కేవై ప్రణయ్ మాట్లాడుతూ, “శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కానీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కబ్జాదారులకు సహకరిస్తున్నారు” అని మండిపడ్డారు.భూమి కబ్జా మాఫియాపై ఆగ్రహం,ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జా జరుగుతుంటే, అధికారుల స్పందన ‘మాకు తెలియదు’, ‘మా దృష్టికి రాలేదు’ అన్నదానికే పరిమితం అవుతోంది. చెరువులలో తవ్విన మట్టిని ఉపయోగించి ఇళ్లను నిర్మిస్తున్నారు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం” అని ప్రణయ్ పేర్కొన్నారు.సీఐటీయూ ప్రధాన డిమాండ్లు. ప్రభుత్వ భూముల సర్వే చేసి హద్దులు పాతాలి కంచనిర్మాణం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి చెరువులు, కుంటల ఆక్రమణ తొలగించాలి ఇప్పటికే నిర్మించిన అక్రమ ఇండ్లను తొలగించి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి“ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, సీపీఎం భూ పోరాటాన్ని ప్రారంభించేందుకు వెనుకాడదు” అని హెచ్చరించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుసీపీఎం మండల నాయకులు నీరటి మల్లేష్, ఏపూరి పవన్ కుమార్, జె. సామిల్, కొత్తపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు ఇచ్చిన ఇలియాస్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 28: మెదక్ జిల్లా. శివంపేట మండల, గూడూరు గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షల సందర్భంగా గ్రామ ముస్లిం సోదరులకు ప్రముఖ వ్యాపారవేత్త మోజం ఖురేష్,ఇలియాస్, ఇర్ఫాన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇస్తారు విందును స్థానిక మసీదు యందు ఇవ్వడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విందును స్వీకరించడం జరిగింది.

## ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్లొద్దు




ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 28)ఆన్ లైన్ బెట్టింగ్, లు గేమ్ ల జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసు కోవద్దని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్ లు జరుగుతున్న వేళ ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్ లైన్ గేమ్స్ కూడా , ప్రమాద కర మన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్ లైన్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళి, నష్ట పోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మ హత్య లకు పాల్పడు తున్నారని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు , బెట్టింగ్ లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## త్రైత శకం 47 యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్ ను జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు.ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత,మరియు తెలుగు నెలల విశిష్టత,త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు.తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్,మాజీ కౌన్సిలర్స్ నాగరాజు,దయాకర్,సమ్మద్, బారాస టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఊళ్లేంగుల సందీప్, మండల యాత్ ప్రెసిడెంట్ దేవునూరు సతీష్,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జమ్ములమ్మ క్షేత్రాన్ని దర్శించుకున్న సంస్థానాధీశుల వంశస్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 28 (ప్రజా గొంతుశ్రీ జమ్ములమ్మ పరశు రామ స్వామి క్షేత్రాన్ని గద్వాల సంస్థానాధీశుల వంశస్తులైన శ్రీకృష్ణరాంభూపాల్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ వెంకట్ రాములు, ఈవో పురందర కుమారు, పూజారులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రంఆయనకు అందజేశారు.

# యువత అభివృద్దే కాంగ్రెస్ సంకల్పం...

ప్రజాగొంతుక. కామారెడ్డి/మాచారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్మాచారెడ్డి మండలం:రాష్ట్రంలో యువతను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత పూర్తిగా సద్వోగం చేసుకోవాలని కామారెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జు భాయ్ పేర్కొన్నారు శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించేందుకు కృషి చేస్తుందని ముఖ్యంగా స్వయం ఉపాధికి అవసరమైన మార్గదర్శకాలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు,యువతకు శిక్షణ లోన్ సౌకర్యాలు స్టార్టప్ మద్దతుతో అగ్రగామిగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని రంగాల వారు అభినందించాలని సూచించారు అదేవిధంగా కామారెడ్డి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి నాయకత్వంలో నియోజకవర్గ యువత అభివృద్ధి చెందేందుకు విస్తృతంగా చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు ప్రతి యువకుడికి ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వ పథకాలను పూర్తిగా అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించేందుకు యువ కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తున్నాయని అన్నారు రాజీవ్ యువ వికాసం ద్వారా యువత ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉంది కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా స్వయం ఉపాధిని కూడా లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్లాలని అజ్జుభాయ్ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో యువతకు అనుకూలంగా అనేక మార్పులు వస్తున్నాయని కొత్తగా ఏర్పాటు అయిన పథకాలను యువత వినియోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు





## భద్రాచలంలో జరిగిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి.బాధిత కుటుంబాలను ఆదుకోవాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గత రెండు రోజుల కిందట జరిగిన భద్రాచలం ఘటనలో ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ఏరియాని ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కడుతుంటే చూసి చూడనట్టుగా వ్యవహరించడం వలె అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రధానంగా ఈ ఘటన జరిగిందని వారు అన్నారు. 30 సంవత్సరాల కిందట కట్టిన పునాది మీద ఆరంతస్తుల బిల్డింగు కడతానికి ప్రయత్నం చేసిన ఈ ట్రస్టు యజమానిపై చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా ఆ బిల్డింగు పర్మిషన్ ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని ప్రజా సేకరణ చేపట్టకుండా ఎలా పర్మిషన్ ఇచ్చారో ఈ ప్రభుత్వాలు,పాలకులు తెలపాలని వారన్నారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించి ఒకటి నుంచి ఆరు అంతస్తులు కట్టడంలో అంతర్యేమిటి దీనికి సహకరించడంలో పాలకుల సహకారం ఏంటో తెలవాలని వారన్నారు ఇవే కాదు భద్రాచలంలో అనేకమంది నిబంధనలకు విరుద్ధంగా అంతస్తుల మీద అంతస్తులు కడుతూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని చూసి చూడనట్టుగా పాలకులు అధికారులు వ్యవహరిస్తున్నారని వారన్నారు. ఈ ఘటన పై న్యాయ విచారణ జరిపించి బాధితులని ఆదుకోవాలని సరైన సహకారం అందించాలని ఆ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్,పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం పి వై ఎల్ నాయకులు బర్ల రామకృష్ణ,భవన నిర్మాణం జిల్లా అధ్యక్షులు యర్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు కొమరం మల్లేష్,నాయకులు వినేష్ మహిళా సంఘ నాయకురాలు శిరీష,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరి తోటలో పరువు హత్య

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన సాయికుమార్ (19) అనే యువకుడు అదే గ్రామానికి ఓ యువతిని ప్రేమిస్తున్నట్టు తెలియడంతో యువతి తండ్రి సదయ్య సాయికుమార్ గురువారం రోజు జన్మదిన వేడుకలో కావడంతో సాయికుమార్ గురువారం రాత్రి స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలు చేసుకుంటున్న సమయంలో యువతి తండ్రి గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో సాయికుమార్ తీవ్ర గాయాల పాలైన సాయికుమార్ ను స్నేహితులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పరువు అంతే చేశారని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు ఘటన స్థలాన్ని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సందర్శించి విచారణ చేపట్టారు గ్రామంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.





# ఉగాది.శీర్షిక

. కవయిత్రి మంజుల

యాదాద్రి మార్చి 28 ప్రజా గొంతుక ప్రతినిధి.



తొలి ఉగాది.
పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో
తుంపర, తుంపరులుగా
చినుకుల బాణాలు విడుస్తూ ...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరిపులు పలుకగా
భిన్నసంస్కృతులకు బహు పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది..!
సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు
కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా
వచ్చింది తొలి ఉగాది..!
పంచభూతాలు దీవించగా...
చావిడలో పంచాంగ శ్రవణాలు
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు,
షడ్రుచులతో ఉగాదిపచ్చడి...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
మీకు మీ కుటుంబ సభ్యులకు విశ్వావసు నామ సంవత్సర
ఉగాది పండుగ శుభాకాంక్షలు 2025
శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.



## రాగుల సారయ్య సన్మానించిన భాగవత కళాకారులు

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం లద్నూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు రాగుల సారయ్య కు డాక్టరేట్ అవార్డు రావడంతో లద్నూర్ గ్రామంలో ఆనాటి సోదరులు భాగవత గురువుల శాలువాతో సత్కరించి సన్మానించారు.ఒగ్గు కళారంగంలో అందిస్తున్న సేవలను గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఇంకెన్నో అందుకోవాలని మరింత ముందుకు రావాలని తోటి కళాకారులు అన్నారు.రాగుల సారయ్య గురువు పెనుకుల వెంకట మల్లయ్య,బీర్నూరి నారాయణ, కుమ్మరి బాలయ్య,వానపల్లి దశరథ,సర్పంలు,కార్ల శ్రీనివాస్, రవి,వజ్జల భీష్మాచారి,కర్ణాకర్, శ్యామలీల,సొప్పరి స్వామి,ఐలయ్య,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ ధర్నా.

కామారెడ్డి./ బాన్సువాడ. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్ కు న్యాయం జరగాలి. నస్రుల్లాబాద్ సూపర్వైజర్ వాణి మేడం గారి దౌర్జన్యాలకు బొమ్మన్ దేవుపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ అంగన్వాడి సెంటర్లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. ఈ విషయమై ప్రాజెక్టు పరిధిలోని ప్రతి గ్రామ అంగన్వాడీ టీచర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి అంగన్వాడీ టీచర్ సువర్ణ గారికి న్యాయం కావాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ గారు మాట్లాడుతూ న్యాయ విచారణ జరిపించి కచ్చితంగా న్యాయం చేస్తాం ఏ టీచర్ కూడా ఆత్మహత్యాయత్నం చేయకూడదని అంగన్వాడీ టీచర్లందరికీ సూచించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ అన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు. ఎండి. ఖలీల్. గార్లు మాట్లాడుతూ ఏ టీచర్ కూడా ఇలాంటి ఆత్మహత్యాయత్నం చేయరాదని ప్రతి టీచర్ కి విజ్ఞప్తి చేస్తూ. ఇప్పటికైనా అధికారుల ఒత్తిడి దౌర్జన్యాలు ఆపాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు వాణి సూపర్వైజర్ గారిని ప్రాజెక్టు నుండి బదిలీ సబ్ కలెక్టర్ గారికి సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేస్తూ అంగన్వాడీ టీచర్లకు వీరి దగ్గర ఉన్న పాత ఫోన్ లను తీసుకొని పెద్దయి ఫోన్లు ట్యాబులు 5 జిబి రామ్ ఫోన్లను తక్షణమే అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





## ఆర్మీ రిక్రూట్మెంట్ ఉచిత శిక్షణకు ప్రక్రియను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేందుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..అగ్ని వీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ లోకి రిక్రూట్మెంట్ కొరకై 2025- 26 సంవత్సరముకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,శరీర దారుఢ్యం కు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల 359 అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామని , నేడు 240 మంది అభ్యర్థులు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియం నకు చేరుకున్నారని, వీరికి రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్ ఇతర ఫిజికల్ , మెడికల్ టెస్ట్ లు నిర్వహించామని అన్నారు. టెస్ట్ లలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష, శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతి తో కూడా కలిపి ఎన్.టి.పి.సి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన%డ% క్రీడా అధికారి సురేష్ ,రామగుండం ఏసిపి రమేష్ , మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి , ఇతర సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## సర్కిల్ల లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్లో అనుమతులు లేకుండా ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తున్నాయని, వీటివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగుతుందని దానిని వెంటనే అరికట్టాలని సిపిఐ నాయకత్వం గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారులకి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో మున్సిపల్ అధికారులు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ జోనల్ కమిషనర్ కు అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మాణదారులతోటి ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేవిధంగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.అందువల్ల మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్,జంబు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు.. జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం జిల్లాలో నేడు జరిగిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అడ్వైజరి కమిటి సమావేశం డా. జి. అన్నా ప్రసన్నకుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశంజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. కమీషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు, అని అన్నారు. జిల్లాలో (31) స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశాము అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులను అభినందించారు, ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్., డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. శ్రీదేవి , గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, శ్రీమతి సరస్వతి, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గోన్నారు.







## జాతీయస్థాయి ఉడ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్ల విజయకేత ప్రభంజనాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్మహారాష్ట్ర రాష్ట్రం లోని నాగపూర్ జిల్లాలో తేదీ. 22-03-2025 నుండి తేదీ. 26-03-2025 వరకు జరిగిన జాతీయస్థాయి 19 వ సీనియర్ మరియు13 వ సబ్ - జూనియర్ ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో మర్రిగూడ లోని సెయింట్ మేరీ పాఠశాలకు చెందిన జి.సారిక, డి నందిని ,పి.విగ్నేష్, ఓ. కౌశిక్ ,జై పవన్ కుమార్ లు తెలంగాణ రాష్ట్ర జట్ల తరఫున జాతీయస్థాయి ఉడ్ బాల్ టోర్నమెంట్లో అండర్15, సబ్ -జూనియర్ బాలికల - సింగిల్ విభాగంలో జి.సారిక , డి.నందిని లు ఫైనల్ లో తెలంగాణ రాష్ట్ర గుజరాత్ రాష్ట్రం తో హెూరా -పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానం బంగారు - పతాకాన్ని కైవసం చేసుకుంది. అలాగే బాలికల - డబుల్స్- విభాగంలో సెమీ - ఫైనల్లో తెలంగాణ రాష్ట్రం జట్టు మహారాష్ట్ర రాష్ట్రం జట్లు తలపడగగా తెలంగాణ రాష్ట్రం జట్టు మూడువ స్థానం రజత పతాకాన్ని కైవసం చేసుకుంది.అలాగే అండర్ - 15 సబ్ - జూనియర్ బాలురు - విభాగంలో పి. విగ్నేష్ , ఓ.కౌశిక్ ,జె.పవన్ , ఇబ్రహీంపట్నంలోని స్థానిక నాగార్జున హై స్కూల్ పాఠశాలకు చెందిన ఎం. వినయ్ మరియు స్థానిక అంగ్లిస్ట్ హై స్కూల్ పాఠశాలకు చెందిన పి.విగ్నేష్ యాదవ్ టీం -ఈవెంట్ - విభాగంలో గోవా రాష్ట్రం జట్టు తెలంగాణ రాష్ట్ర జట్టు లు హెూరా - హెూరిగా పోరాడి, చివరికి మూడువ స్థానం రజత పతాకాన్ని సాధించింది.బంగారు, రజత పతాకాలను సాధించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ఉడ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి.కే.ఆదర్శ్ , మరియు ఉమ్మడి నలగొండ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఉడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి. ఎం.డి.రహమత్ లు క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉడ్ బాల,కోచ్ లు ఎం.పవన్,బి. నవీన్, కే. శ్రీను ,బి.అభినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో తాజ్ కుర్షీదా మసీదులో ప్రార్థనలు చేసి, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఇచ్చిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్. పండ్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో లౌకిక దేశమని లౌకికవాదం మన జన్మ హక్కు అని, హిందూ ముస్లిం భాయి భాయి గా కలిసి ఉండాలని ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు, అల్లాదయ ప్రజలందరి పైన ఉండి,సుఖ సంతోషాలతో శాంతియుత మార్గంలో ప్రజలంతా కలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండం రతన్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, 22వ డివిజన్ కార్యదర్శి తోగరు దేవేందర్, జిజుల కార్తీక్, మైనార్టీ నాయకులు ఎండి ఆఫీస్, ఎండి జలీల్, ఎండి అఖిల్ పాషా, ఎండి ఖలీల్, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లయ్య మృదేహానికి నివాళులర్పించిన గ్రామసేవకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ రెవెన్యూ డిపార్ట్మెంట్ గత 50 సంవత్సరాలుగా రెవెన్యూ సహాయకునిగా మార్గం బిక్షమయ్య తండ్రి ఎల్లయ్య 90 సంవత్సరాలు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో గ్రామ సేవకులు ఎన్నో రకాలుగా సేవ చేసుకుంటూ 27 మార్చి 2025 రోజున స్వర్గస్తులైనారు. చౌటుప్పల్ మండలం తహసిల్దార్ ఆదేశం ప్రకారం ఆర్ఐ సుధాకర్ 10,000 రూపాయలు దహన సంస్కారాల కొరకు ఇవ్వడం జరిగింది. ఇందులో వీఆర్ఏలు సుగ్రీవులు.నరసింహ, ఎల్లయ్య ,సాయన్న, చంద్రయ్య ,జంగమ్మ, లింగస్వామి పాల్గొన్నారు.



## మహనీయుల జయంతి ఉత్సవాలను సకాలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఉప్పల్ కమిషనర్ కలిసిన ....మాస శేఖర్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 28 మార్చి 2025 ఉప్పల్ న్యూస్ టుడే ,వచ్చే ఏప్రిల్ మాసంలోమాహనీయుల జయంతి పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహనీయులైన పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్ది జయంతి ఉత్సవాలకు కావాల్సిన తగు ఏర్పాట్లను చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం మేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు శేఖర్ మాస మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక కార్యక్రమాలైన మహనీయులు జయంతి పురస్కరించుకుని విగ్రహాలను, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, నూతన రంగులు పూలమాలలతో ముస్తాబు చేసి, సరిపడా పూలమాలలు సిద్ధం చేయాలని కమీషనర్ కు సూచించారు. ప్రభుత్వం తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మాల సంఘాల నేతలు తుమ్మల సందీప్ భూషణ్, నీరుడు అంజన్ కుమార్, కొంద్ర రాములు, రామ నర్సయ్య, కొంగర రామచందర్, శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకటేష్, కోంద్ర లింగస్వామి(జానీ) తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికై ధర్నా

### సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం పోరుబాటలో భాగంగా మార్చి 17 నుండి 27 వరకు మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది సమస్యల పరిష్కారానికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు. ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. మున్సిపాలిటీలోని ఇంటి పన్ను తగ్గించాలని కోరారు. తోపుడుబండ్ల వాళ్లకు మార్కెట్ను ఏర్పాటు చేయాలన్నారు. చౌటుప్పల్ పెద్ద చెరువుని నాగులకుంటను మంచినీటితో నింపి సుందరీ కరణ చేయాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని. కస్తూర్బా స్కూల్ ని. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని స్మశానవాటి కలను నిర్మించాలని అన్నారు. అన్ని వార్డుల్లోని దివిస్ వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించాలన్నారు. గాంధీ పార్కు సుందరీకరణ చేసి సులాబ్ కాంప్లెక్స్ను నిర్మించాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రి నీ త్వరగా ప్రారంభించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సర్వీస్ రోడ్లో వేస్తున్న అండర్ డ్రైనేజీ ని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ ఏర్పడి అభివృద్ధిలో మాత్రం శూన్యమని విమర్శించారు.... ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా. అవ్వారి రామేశ్వరి. రాగిరి కృష్ణయ్య. నాయకులు బండారు నరసింహ. బత్తుల దాసు. ఆకుల ధర్మయ్య. దండ అరుణ్ కుమార్. గోపగోని లక్ష్మణ్. ఉష్కాగుల శ్రీనివాస్. కందగట్ల ఆనంద్. తూర్పునూరి మల్లేశం. బొడ్డు అంజిరెడ్డి. గుణముని ఐలయ్య. సప్పిడి శ్రీనివాసరెడ్డి. కల్వకుంట్ల శివ. ధర్మ రెడ్డి. బాతరాజు దశరథ. కృష్ణ. పాల్గొన్నారు




## ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 28:మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవన గారి శ్రీను, లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల యందు నిర్వహించడం జరిగింది. అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం చే, ఉచిత పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి బిపి, షుగర్, డెంటల్, తదితర చికిత్సలను చేయడం జరిగింది. అలాగే ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, మెదక్ జిల్లారెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జీ. శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు,దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్ సభ్యులు శ్రీనివాస్, వి సతీష్ రావు లు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్

ప్రజా గొంతుక/మల్యాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వాటికి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ అన్నారు. మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో పరిధిలోని ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన", "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన ", "సుకన్య సమృద్ధి యోజన", "అటల్ పెన్షన్ యోజన" పథకాల గురించి వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి చెందిన నామినీకి అందజేయడం జరుగుతుందని తెలిపారు. రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్ మల్లేశం, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసము పథకము సద్వినియోగం చేసుకోండి




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల లోని చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసము పథకము కొరకు ధరఖాస్తు చేసుకోవాలని వయస్సు 21 నుండి 55 సంవత్సరములు కలిగి ఉండాలని వ్యవసాయ అనుబంధ రంగాల కొరకు దరఖాస్తు చేసుకోను వారి వయస్సు 21 నుండి 60 సంవత్సరములు ఉండాలని స్థానిక ఎంపీడీఓ జి, తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశ పెట్టిన "రాజీవ్ యువ వికాసము" పథకములో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనారిటీ అండ్ ఇబ్స్/ ర్రీస్ నుండి ఓబీమ్ఎ్మ. సి జి జి, గవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్ ద్వార ఆన్లైన్ చేసుకోవచ్చును ఇట్టి ఆన్లైన్ అవకాశము ప్రభుత్వ ప్రవేశ పెట్టిన షెడ్యుల్ ప్రకారముగా ఏప్రిల్ 5. వరకు ఆన్లైన్ ద్వార అప్లికేషన్ చేసుకోవచ్చును అప్లై చేసుకున్న వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మీ యొక్క ఫారములు ఇవ్వాలని పేర్కొన్నారు.నిధుల నమూనా 50,000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 100% సబ్సిడీ.50001 నుండి 100000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 90% సబ్సిడీ, బ్యాంకు లోన్ 10%, 100001 నుండి 200000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 80% సబ్సిడీ, బ్యాంకు లోన్ 20%200001 నుండి 400000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 70% సబ్సిడీ, బ్యాంకు లోన్ 30% ధరఖాస్తు చేసుకొనుటకు కావాల్సిన డాక్యుమెంట్ లు ఆదాయం, అధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, జతపరచాలని తెలిపారు.

# రాష్ట్రంలో ఆర్ఎంపి లపై
# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కేసులు నమోదు

### పరిధికి మించి వైద్యం చేస్తున్నట్టుగా గుర్తించిన టీజీఎంసీ అధికారులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలపై కేసుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే 400 మందికి పైగా కేసులు నమోదు చేసినప్పటికీ ఆర్ఎంపీ,పీఎంపీలు తమ తీరు మార్చుకోకుండా పరిధికి మించి వైద్యం చేస్తూ పేద,అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సొమ్ము చేసుకొని వారి ఆరోగ్యాలు, ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటూనే ఉన్నారు. గత కొన్ని నెలలుగా నకిలీ వైద్యులపై తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్న తెలంగాణా మెడికల్ కౌన్సిల్ అధికారులు గత, ఈ నెలలో హైదరాబాదు,నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట పట్టణంలో తనిఖీలు నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ ఫరిధిలో ఎన్ఎంసి చట్టం 34,54 టిఎస్ఎంపిఆర్ చట్టం 22 ప్రకారం కేసులు నమోదు చేశామని, వారి పరిధి దాటి వైద్యం చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు నమోదు చేస్తామని, రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఎంసి చట్టాన్ని అమలు చేస్తామని దీనిపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండదని టీజీఎంసీ చైర్మన్ డా. మహేశ్ కుమార్ స్పష్టం చేశారు.కేసులు నమోదు చేయబడిన ఆర్ఎంపిల వివరాలుమియాపూర్ పోలీసు స్టేషన్బీ1.పి.అరవింద, శ్రీ వెంకటేశ్వర క్లినిక్, మార్తాండ నగర్, గణేష్ టెంపుల్ రోడ్, న్యూ హాఫీజ్ పేట్, కొండాపూర్.2.ఏం. కవిత, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, మార్తాండ నగర్, లాస్ట్ బస్ స్టాప్, న్యూ హాఫీజ్ పేట్.3.ఏ.రమేశ్, శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ప్రేమ్ నగర్, బీ–బ్లాక్, న్యూ హాఫీజ్ పేట్, కొండాపూర్. 4.ఏండీ.అబ్దుల్ వహీద్. రెహమనియా క్లినిక్, గణేశ్ మండపం దగ్గర, న్యూ హాఫీజ్ పేట. 5.ఎస్.రామ కిరణ్, కిరణ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా, మదీనాగూడ, చందనగర్. జీడిమెట్ల పోలీసు స్టేషన్:1.పి.రవీంద్రన్. రవీంద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్, చింతల్, హెచ్ఎంటి రోడ్.2.భిక్షపతి గౌడ్. శారదా ఫస్ట్ ఎయిడ్ సెంటర్, అంబేద్కర్ నగర్, మేన్ రోడ్, హెచ్ఎంటి రోడ్, చింతల్.3.బీ.ఎస్.రావు. శ్రీహరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, గణేశ్ నగర్, చింతల్. 4.సాయిని లక్ష్మీ బాబు. గాయత్రి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, అంబేద్కర్ నగర్, చింతల్. కేపీహెచ్ బీ కాలనీ పోలీస్ స్టేషన్ :1.ఆర్.నవకాంత్, కేర్ అండ్ క్యూర్ క్లినిక్, నిజాంపేట.మీర్ పేట పోలీసు స్టేషన్:1.ఏం. రమేశ్, సానియా క్లినిక్, డీఎన్ఆర్ కాలనీ, జిల్లెలగూడ.2.కే. మహేశ్,వర్షిత్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కమల నగర్ కాలనీ, జిల్లెలగూడ. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట:1.యూ.లింగాచారి, కావేరి పాలీ క్లినిక్, తల్లి,పిల్లల ఆసుపత్రి, మేన్ రోడ్, అచ్చంపేట. 2.ఎం.నరేందర్. సాయి క్లినిక్, ఓల్డ్ బస్టాండు దగ్గర, అచ్చంపేట.చాలా వరకు ఆర్ఎంపిలు వారు ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబిబిఎస్ డాక్టర్ల వలె వారి పరిధి దాటి అశాస్త్రీయంగా, ఎటువంటి అవసరం ఉందని గుర్తించకుండా వారి ఇష్టారీతినా యాంటీబయోటిక్స్, స్టెరోయిడ్స్, నొప్పి నివారణ ఇంజెక్షన్స్ ఇవ్వడం వలన ప్రజారోగ్యానికి పెను ముప్పు పొంచి ఉందని కావున పరిధి దాటి వైద్యం చేసే ఆర్ఎంపి లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కఠినంగా వ్యవహరిస్తుందని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ కుమార్ తెలిపారు.

# అభాగ్యులకు అండగా
# నిలుస్తున్నందుకు అభినందనలు

### వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి




( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకిర్: నల్లగొండ జిల్లా :మార్చి:28మానసిక స్థితి కోల్పోయిన వారికి అండగా నిలుస్తున్న వయోవృద్ధుల శాఖ వారికి సేవా భారతి సంస్థకు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమార్చి 22 నాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మమత అనే మానసిక స్థితి సరిగా లేక ట్రైన్ లో అన్నవరం పని కోసం వెళుతుండగా నల్గొండ రైల్వే స్టేషన్ లో దిగి ఒంటరిగా కూర్చుని బాధపడుతుండగా గుర్తించిన సేవా భారతి వాలంటీరు భీమనపల్లి శ్రీకాంత్ ఆ మహిళతో మాట్లాడి మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ వారికి సమాచారం అందించడంతో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి ఆదేశాల మేరకు ఆ మహిళకు ఆశ్రయం కల్పించాల్సిందిగా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డిని ఆదేశించడం జరిగింది. శ్రీ సేవా చారిటబుల్ ట్రస్ట్ చందనపల్లి లో గల వృద్ధాశ్రమంలో చోటు కల్పించవలసిందిగా నిర్వాహకులని కోరడం ఆశ్రయం కల్పించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. ఆ మహిళ మాట్లాడే భాషను బెంగాలీ గా గుర్తించి సామాజిక మాధ్యమం ఫేస్బుక్ ద్వారా వారి గ్రామానికి సమాచారం తెలియజేయడంతో ఈరోజు వారి కుటుంబ సభ్యులు పశ్చిమ బెంగాల్ నుండి రావడంతో నల్గొండ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వారి వివరాలు సేకరించి వారితో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించి మహిళ యొక్క భద్రత పని ప్రదేశాలలో మరియు ప్రయాణ వేళలో జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ మునగాల నాగిరెడ్డి సేవా భారతి భీమనపల్లి శ్రీకాంత్ శ్రీ సేవ చారిటబుల్ ట్రస్ట్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ టెంట్ హౌస్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 28 (ప్లగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోగల క్రాంతివనం రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "%ూూ% టెంట్ హౌస్ మరియు ఈవెంట్ ఆర్గనైజర్స్" ను కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు విషయంలో వినియోగదరులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షైక్ అఖిల్ పటేల్, అదిల్ పటేల్, జమీల్ పటేల్, మహమ్మద్ ఖదీర్, ఇర్ఫాన్ పటేల్, ఫర్హాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘ భవన పునర్ నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునాన్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనం నందు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయాహస్తం ,పొదుపునిది, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి ఈ పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు. ఎప్పటిలాగే సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల సమక్షంలో లావాదేవీల గురించి చర్చించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. నేతన్నల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. సంఘ సభ్యులను అందర్నీ కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న సహకార సంఘ భవనం పునర్నిర్మాణం చేసుకోవడం వల్ల చేనేత మొగ్గాల ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వెల్లడించారు. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డికి భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి బాలేన మల్లయ్య,%ఎష్ట% నరసింహారావు అప్పం శ్రీనివాస్ రావు ,రాపోలు గిరీష్ కుమార్ ,గందూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్ , ముశం హరి, యలగందుల సాయి నేత ,మోత్కూరి మధు యలగందుల లక్ష్మయ్య ,ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం లకు అండగా కాంగ్రెస్ పార్టీ

### వ్యవసాయ మార్కెట్ కమిటీ ఊటీచైర్మన్ కొప్పుల వేణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16,19 వార్డు ఖమ్మం రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా మఘ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంలో 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తు అల్లాను తలుచుకుంటూ ప్రార్థనలు చేస్తారన్నారు. గతంలో సూర్యాపేట మున్సిపాలిటి 34 వార్డులు ఉన్నప్పుడు 4 సీట్లు జనరల్ రిజర్వేషన్ ఉన్నప్పుడు ముస్లిం లకు కేటాయించిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని తెలిపారు. ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పించారని అన్నారు. మత పెద్దలు ఇమామ్ ముఫ్తి అస్రార్ ఖాన్ కోరిన విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి వద్ద ప్రభుత్వ స్థలంను ముస్లిం బాలికల అరబిక్ పాఠశాలను విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో మాట్లాడి స్థలం మంజూరు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీర్ రెడ్డి లతో మాట్లడి స్థలం కేటాయిస్తామని అన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ పథకాల అమలులో ముస్లిం సోదరులు నేరుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని కలిసి తెలియజేయవచ్చని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్,శబరి, గుణగంటి వంశీ, అయూబ్ ఖాన్, నాగుల వాసు, రావుల రాంబాబు, నర్సింగ్ మహేష్,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 28:గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ దాతల సహాయ, సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా వెల్లడించారు. శుక్రవారం నాడు శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు..కాగా దొంతి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. శివంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతోపాటు, మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, డెంటల్ డాక్టర్లు శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్ రావు, తోట శ్రీనివాస్, మద్దెల రమేష్, సతీష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు, గ్రామ కార్యదర్శి రమేష్, తో పాటు భవనగారి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.




### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఉగాది కవి సమ్మేళనము

శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 28 (ప్రజాగొంతుక) : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయిగారు జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ శ్రీ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి శ్రీ కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్ యెందూరి సురేష్ బాబుగారులు హజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ " ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు" అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెందూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, %+.ఎ%. రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు ఇబ్బందులు
# లేకుండా వసతుల కల్పన



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 28 (ప్రజాగొంతుక): రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధీకారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.



# యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ త్రైత శకం 47 యుగాది క్యాలెండర్ ను బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్ ఐ ఎస్ కె అమిద్,మరియు డిప్యూటీ తహసీల్దార్ ఫన్నీ కిషోర్, కానిస్టేబుల్ రాఖేష్, నర్సిరెడ్డి, తదితరులు ఆవిష్కరించారు.సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యుడు కొన్నే ఉపేందర్, అల్వల రాజు పాల్గొన్నారు.



## గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 28 (ప్రజాగొంతుక): తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి .పొన్నం ప్రభాకర్ స్పీకర్ .గడ్డం ప్రసాద్ , టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథోరిటీ శివసేన రెడ్డి,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ గారు,ఓబీసీ దేవెలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి,జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు,దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సీఎం ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయమని తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు 29 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా ఈ కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ లను అవమానపరిచిన మాజీ మంత్రులు తక్షణమే క్షమాపణ చెప్పాలి

### పెద్దపల్లి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులు సోనాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంట్రాన్స్ జెండర్ లను శాసనసభలో అవమానపరిచే విధంగా మాట్లాడిన మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డిలు తక్షణమే క్షమాపణ చెప్పాలని పెద్దపల్లి ట్రాన్స్ కమ్యూనిటీ నియోజకవర్గ అధ్యక్షులు సోనాలి శుక్రవారం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ లను హక్కును చేర్చుకొని శిక్షణ ఇచ్చి ట్రాఫిక్ లో ఉద్యోగాలు కల్పించింది అన్నారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్ జెండర్ లకు ఎలాంటి సహాయం చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు అవమానపరిచినందునా తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ పెద్దపల్లి కమ్యూనిటీ నియోజకవర్గ అధ్యక్షురాలు సోనాలి, శివాని, జ్వాలా, రిషిత, వైష్ణవి, లాస్య, అనిత శుష్మ, శ్రావ్య పాల్గొన్నారు.





## సెర్ఫ్ ఉద్యోగులకు శిక్షణలోప్రశంస పత్రం అందుకున్న మారెళ్ళ శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపెల్లి జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రానున్న రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్ళుటకు పలు ప్రత్యేక రంగాలపై ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సేర్ప్) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళా సభ్యులను వారు స్వంతహాగా గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు మరియు చిన్న పార్టీ సంస్థలను లేక సేవా కార్యక్రమాలను చేసే విధంగా వారికి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని పరిశ్రమలను ఏ విధంగా ప్రారంభించుకోవాలి అనే అంశం మీద సెర్ఫ్ సీఈఓ నిర్ణయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఇద్దరు ఏపిఎం లు ఇద్దరు సీసీలను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ యూసుఫ్ గూడ లో ఉన్నటువంటి దేశంలో ఒకటైన ఎన్ఐఎంఎస్ఎంఈ శిక్షణ కేంద్రంలో ఐదు రోజుల శిక్షణను ఇప్పించడ%శీ% జరిగింది. పెద్దపల్లి జిల్లా నుండి సీసీలు మారెల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, ఏపిఎంలు పోచం, గీత లను ఎంపిక చేయడం జరిగింది. శిక్షణ చివరి రోజున ప్రశంస పత్రాన్ని నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్ ప్రశంస పత్రాన్ని అందించారు, రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూల సంస్థను మరింత అభివృద్ధి చేసే దశలో ముందడుగు వేస్తున్న తరుణంలో రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతున్న వ్యవస్థలో భాగంగా ఈ శిక్షణ ఎంతో ప్రాముఖ్యతతో చోటుచేసుకుందని శిక్షణకు వెళ్లిన పెద్దపల్లి జిల్లా ఓదెల మండల సెర్ఫ్ సంస్థ సీసీ మారెళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల 24 నుండి శుక్రవారం వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వం అధికార యంత్రాంగం తమకు సంస్థ ముందడుగు వేయుటకు మార్గం చూపుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు..

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంమతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు, పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. అనంతరం సామూహిక ప్రార్ధన జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ కి దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు. ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు ఎంఏ హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్, మాజీ ఏసీపీ హబీబ్ ఖాన్, జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ కైర్ అధ్యక్షులు సయీద్, ఎంఏ మొయిద్, ఎంఏ హాది, జుబేర్, మాసూద్ బిజీ, లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం, ఖలీల్, మతిన్, బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు, సోదరీమణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సయ్యద్ మొబినొద్దీన్, జావిద్, ఉప్పు రాజ్ కుమార్, ఖదీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్ (రఫ్) , మొకీం, ఆదిల్ ఖాన్, తౌఫిక్, రిజ్వాన్, జహీర్, జుబేర్, రఫీ ఉల్లా ఖాన్, ముభాషీర్, అథిక్, మునీర్, అఫ్జల్ బాబా, మొకీం, సయ్యద్ యజాజ్, డాక్టర్ అజీజ్, ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్, సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు బి ఆర్ ఎస్ నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.





## పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య... దారుణం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామంలో గురువారం రాత్రి జరిగిన దారుణ హత్య 17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ అనే యువకుడు తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో,అదే గ్రామానికి చెందిన ఓ యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు,సాయికుమార్,సదయ్య కుమార్తె గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న సదయ్య,వారి ప్రేమను వ్యతిరేకించాడు. గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు కావడంతో,తన స్నేహితులతో కలిసి గ్రామం శివారులో వేడుకలు జరుపుకుంటున్నాడు.ఈ విషయం తెలుసుకున్న సదయ్య,అక్కడికి చేరుకుని సాయికుమార్ పై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసిపి కృష్ణ,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,నిందితుడిని అరెస్టు చేశారు.



## ముస్లిం లకు అండగా కాంగ్రెస్ పార్టీ

### వ్యవసాయ మార్కెట్ కమిటీ ఊటీచైర్మన్ కొప్పుల వేణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16,19 వార్డు ఖమ్మం రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా మఘ్ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంలో 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తు అల్లాను తలుచుకుంటూ ప్రార్థనలు చేస్తారన్నారు. గతంలో సూర్యాపేట మున్సిపాలిటి 34 వార్డులు ఉన్నప్పుడు 4 సీట్లు జనరల్ రిజర్వేషన్ ఉన్నప్పుడు ముస్లిం లకు కేటాయించిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని తెలిపారు. ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పించారని అన్నారు. మత పెద్దలు ఇమామ్ ముఫ్తి అస్రార్ ఖాన్ కోరిన విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి వద్ద ప్రభుత్వ స్థలంను ముస్లిం బాలికల అరబిక్ పాఠశాలను విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో మాట్లాడి స్థలం మంజూరు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీర్ రెడ్డి లతో మాట్లడి స్థలం కేటాయిస్తామని అన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ పథకాల అమలులో ముస్లిం సోదరులు నేరుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని కలిసి తెలియజేయవచ్చని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్,శబరి, గుణగంటి వంశీ, అయూబ్ ఖాన్, నాగుల వాసు, రావుల రాంబాబు, నర్సింగ్ మహేష్,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

